# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 6

శుక్రవారం, జూన్ 30, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## రూ.323.71 కోట్లతో తెలంగాణలో మధ్యాహ్న భోజన పథకం



న్యూఢిల్లీ, జూన్ 29: తెలంగాణలో రూ. 323.71 కోట్ల వ్యయంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. కేంద్ర విద్యా శాఖలోని ప్రాజెక్టు ఆమోదాల బోర్డు అందుకు ఆమోదముద్ర వేసింది. ఈ మొత్తంలో కేంద్రం తన వాటాగా రూ.203.76 కోట్లతో పాటు 45,078.67 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని అందించనుంది. మిగిలిన రూ.119.95 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాల్సి ఉంటుంది. కాగా, ఈ ఏడాది 231 రోజుల పాటు 16.67 లక్షల మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందించనున్నారు.

# టీఎస్ పాలిటిక్స్.. ఎంఐఎం ఆట మొదలు



## రాష్ట్రమంతటా పోటీ చేసే యోచన.. 45 స్థానాల్లో పోటీకి సిద్ధం

**మైనారిటీ వర్గాలు ఎక్కువ ఉన్న నియోజకవర్గాలే లక్ష్యం**

**ఓట్ల చీలిక రాజకీయాలే అనే అభిప్రాయాలు**

హైదరాబాద్: రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. రోజు రోజుకీ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఏ టీమ్‌లు, బి-టీమ్‌లు అంటూ విపక్షాలపై ఆరోపణలు, ప్రత్యారోపణలతో వాగ్బాణాలు సంధించుకుంటున్న తరుణంలో మరో తాజా పరిణామం చర్చనీయాంశంగా మారింది. అన్ని పార్టీలు ఒక్కసారిగా ఇది నిజమేనా.. అని ఆలోచించే పరిస్థితి ఏర్పడింది. వీటంతటికి కారణం.. గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రత్యేక గుర్తింపు పొందిన ఎంఐఎం పార్టీ.. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో పోటీ చేసే యోచనలో ఉన్నట్లు ఆ పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ ప్రకటించడమే.

### 40 స్థానాలు తగ్గకుండా..

ఇటీవల ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో అన్ని చోట్లా పోటీ చేస్తామని.. తమకు అన్ని నియోజకవర్గాల్లోనూ బలముందని వ్యాఖ్యానించారు. అయితే రాజకీయ విశ్లేషకుల అంచనా ప్రకారం.. ఎంఐఎం పార్టీ 40 స్థానాలకు తగ్గకుండా పోటీ చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా మైనారిటీ వర్గ ప్రజలు ఎక్కువగా ఉన్న నియోజకవర్గాల్లో తమ పార్టీ అభ్యర్థులను నిలబెట్టే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్‌తోపాటు.. నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ జిల్లాలలపై గురి పెట్టినట్లు సమాచారం. ఈ జిల్లాల్లో మైనారిటీ వర్గ ప్రజలు ఎక్కువగా ఉందన్న విషయం తెలిసిందే. అయితే... ఇటీవల కాలంలో బీజేపీ పార్టీ ఈ జిల్లాల్లోనే మత రాజకీయాలకు పాల్పడుతూ.. ఒక వర్గాన్ని పూర్తిగా విస్మరిస్తోందని, శత్రువులుగా చూస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో.. బీజేపీ లక్ష్యంగా సదరు వర్గం శ్రేయస్సే లక్ష్యంగా ఎంఐఎం ఈ మూడు జిల్లాలపై దృష్టి పెట్టినట్లు తెలుస్తోంది. ఇప్పటికే గ్రేటర్‌తోపాటు తాము ప్రభావం చూపగలిగే నియోజకవర్గాల విషయంలో ఆ పార్టీ స్పష్టతకు వచ్చినట్లు సమాచారం.

### అధికార పార్టీకి అనుకూల శత్రువుగా..

ఇప్పటి వరకు గ్రేటర్ హైదరాబాద్‌పైనే ఎక్కువ ఫోకస్ పెడుతూవచ్చిన ఎంఐఎం.. ఒక్కసారిగా చేసిన తాజా ప్రకటన వెనుక పెద్ద వ్యూహమే ఉందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీకి అనుకూల శత్రువుగా.. ప్రతిపక్ష ఓట్లను చీల్చే వ్యూహంతోనే ఎంఐఎం పార్టీ రంగంలోకి దిగుతున్నట్లు.. దీనికి గులాబీ బాస్ ఆశీస్సులు ఉన్నట్లు రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

### కాంగ్రెస్ ఓట్లను చీల్చడమే లక్ష్యం..

ఎంఐఎం పార్టీ తాజా ప్రకటన వెనుక మరో పెద్ద వ్యూహం ఉందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా గత కొంత కాలంగా గ్రాఫ్ పెంచుకుంటూ జోరు మీదున్న కాంగ్రెస్ పార్టీ ఓట్లను చీల్చడమే లక్ష్యంగా ఎంఐఎం తాజా వ్యూహంగా ఉందనే వ్యాఖ్యలు వ్యక్తమవుతున్నాయి. 'మొదటి నుంచి మైనారిటీలు కాంగ్రెస్ పార్టీవైపు మొగ్గు చూపడం తెలిసిందే. అయితే.. వచ్చే ఎన్నికల్లో ఇదే పరిస్థితి పునరావృతమైతే బీఆర్ఎస్‌కు చేటు కలుగుతుంది. దీంతో.. తాము పోటీలో నిలవడం ద్వారా మైనారిటీ ఓట్లన్నిటినీ తమవైపు మళ్లించుకోవడం.. కాంగ్రెస్‌కు పడే ఓట్లలో చీలక తేవడం.. అంతిమంగా అధికార పార్టీకి మేలు చేయడం అనే వ్యూహం కూడా ఉండొచ్చు'. అని విశ్లేషకులు అంటున్నారు. అంతేకాకుండా.. బీఆర్ఎస్‌పై పైకి విమర్శలు చేస్తున్నప్పటికీ.. ఇద్దరూ రహస్య మిత్రులే అనే అభిప్రాయాలు సైతం వ్యక్తమవుతున్నాయి. పాతబస్తీలో సమస్యలు, రాష్ట్రంలోని మైనారిటీ వర్గ ప్రజల శ్రేయస్సు కోసం ఎప్పుడూ ఆశించిన స్థాయిలో కోట్లాడిన పరిస్థితులు లేవని.. ఇదే బీఆర్ఎస్, ఎంఐఎంల మధ్య రహస్య మిత్రత్వానికి నిదర్శనమని అంటున్నారు.

### కాంగ్రెస్‌తో కటీఫ్ ఎందుకు?

వాస్తవానికి మొదటి నుంచి.. ఎంఐఎం.. కాంగ్రెస్ పార్టీవైపే మొగ్గు చూపేది. అటు కాంగ్రెస్ పార్టీ కూడా ఎంఐఎంకు తగిన ప్రాధాన్యం ఇచ్చేది. ఈ క్రమంలోనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జరిగిన నియోజకవర్గాల పునర్విభజనలో.. హైదరాబాద్‌లో ఎంఐఎం బలం పెంచేలా చర్యలు తీసుకున్నారు. దీంతో అప్పటి వరకు నాలుగు సీట్లకే పరిమితమైన ఎంఐఎం.. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత ఏడు నియోజకవర్గాలకు పెరిగింది. ఇంతలా ఎంఐఎంను బలోపేతం చేసిన కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎంఐఎం అడుగులు వేయడంపై ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. రాజకీయ విశ్లేషకులు మాత్రం.. రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్‌లో కొత్త నాయకత్వంతో ఎంఐఎంకు సయోధ్య లేకపోవడం, అదే విధంగా జాతీయ స్థాయిలో బీజేపీ విపక్ష కూటమికి కాంగ్రెస్ ప్రాతినిధ్యం వహించే దిశగా అడుగులు పడడాన్ని కారణాలు చూపుతున్నారు. 'గత కొన్నేళ్లుగా జాతీయ స్థాయిలో విస్తరిస్తున్న ఎంఐఎం.. పలు రాష్ట్రాల ఎన్నికల సమయంలో.. బీజేపీకి అనుకూల శత్రువుగా వ్యవహరించి.. కాంగ్రెస్ అపజయానికి కారణమైంది. దీంతో.. ఇప్పుడు బీజేపీ విపక్ష కూటమిలోని కాంగ్రెస్‌తో చేతులు కలపలేని పరిస్థితి ఏర్పడింది.' అని విశ్లేషకులు అంటున్నారు.

### రాహుల్ రాకతో.. చెడిన స్నేహం:

మరోవైపు.. కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా ఎంఐఎం పార్టీ జాతీయ స్థాయిలో



- మిగతా 2వ పేజీలో



## తెలంగాణను దోచేసి.. మూట ముల్లెతో మహారాష్ట్రకు

**అసెంబ్లీ ఎన్నికల ముందు నిర్వహణకు అయిష్టత!**

**త్వరలో నోటిఫికేషన్ అనగా కోర్టుకు సింగరేణి యాజమాన్యం**

**అక్టోబరులో నిర్వహిస్తామని విజ్ఞప్తి**

**అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా మళ్లీ వాయిదా కోరే అవకాశం?**

భూపాలపల్లి, హైదరాబాద్, జూన్ 29: సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు ఈ ఏడాది కూడా జరిగే అవకాశాల్లేవా? రెండేళ్లుగా వాయిదా పడుతున్న ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరిగే అసెంబ్లీ ఎలక్షన్స్ తర్వాతే నిర్వహించే అవకాశాలున్నాయా? సింగరేణి ఎన్నికలంటే బీఆర్ఎస్ భయపడుతోందా? అసెంబ్లీ ఎన్నికల్లోపు నిర్వహిస్తే.. ఒకవేళ ఓడిపోతే, ఆ ప్రభావం మొత్తంగా అసెంబ్లీ ఎన్నికలపై పడుతుందని జంకుతోందా? గుర్తింపు సంఘం ఎన్నికల వాయిదా పడటమే తమ పార్టీకి ఫాయిదా అని ఎప్పటికప్పుడు సింగరేణి యాజమాన్యంతో కలిసి ఆ దిశగా వ్యూహాత్మకంగా పావులు కదుపుతోందా?

- మిగతా 2వ పేజీలో



## బీజేపీకి ఇలాంటి చికిత్సే అవసరం!

**రాష్ట్ర నాయకత్వంపై జితేందర్‌రెడ్డి వ్యంగ్యాస్త్రం**

**ట్విటర్‌లో వీడియో పోస్టు.. అగ్ర నేతలకు ట్యాగ్**

**వివాదాస్పదం కావడంతో కాసేపటికే మరో పోస్టు**

**బండి నాయకత్వాన్ని ప్రశ్నించేటోళ్ల కోసమేనని వ్యాఖ్య**

**వీడియోను తప్పుగా అర్థం చేసుకున్నారని స్పష్టీకరణ**

**తొలిపోస్టును రీట్వీట్ చేస్తూ జితేందర్‌కు రేవంత ప్రశంస**

హైదరాబాద్, జూన 29 : బీజేపీ రాష్ట్ర నాయకత్వాన్ని ఉద్దేశించి ఆ పార్టీ ముఖ్య నేత జితేందర్‌రెడ్డి ట్విటర్‌లో పెట్టిన పోస్టు పెద్ద దుమారాన్నే రేపింది. బీజేపీ నాయకత్వానికి చికిత్స అవసరమంటూ బుధవారం ఓ వీడియోను ఆయన పోస్టు చేశారు.

- మిగతా 2వ పేజీలో



## తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం!

**కారుకొండ వ్యవసాయ క్షేత్రంలో తీవ్ర గుండెపోటు**

**గవర్నర్, సీఎం తీవ్ర దిగ్భ్రాంతి.. గుర్రంగూడలోని ఇంటికి వెళ్లి నివాళులర్పించిన కేసీఆర్**

తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ఊపునిచ్చిన ఓ గొంతు మూగబోయింది. సభలు, సమావేశాల్లో తన గళాన్ని వినిపించి.. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను పల్లె పల్లెకు చేరేలా చేసిన గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ వేద సాయిచంద్ (39) ఇక లేరు. గురువారం తెల్లవారుజామున తీవ్ర గుండెపోటుతో మృతి చెందారు. నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలం కారుకొండలోని తన వ్యవసాయ

- మిగతా 2వ పేజీలో



## బాబు, వైఎస్‌ల కలబోత కేసీఆర్

హైదరాబాద్ సిటీ, జూన్ 29: ప్రభుత్వ పాలనలో సీఎం కేసీఆర్ గత ముఖ్యమంత్రులైన చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డిలలోని పాజిటివ్ అంశాల కలబోత అని మంత్రి కేటీఆర్ అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉండగా వాణిజ్యం, ఐటీ రంగాలను ముందుకు నడిపించి, సీఈవోగా పిలిపించుకున్నారని గుర్తు చేశారు. రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండగా, రైతులు, గ్రామీణ ప్రాంతాలు, పేదల సమస్యల పట్ల శ్రద్ధ కలిగిన వ్యక్తిగా నిరూపించుకొనేందుకు తపించారన్నారు. కేసీఆర్ తొమ్మిదేళ్ల పాలనలో వాళ్లిద్దరి లాగా కొన్ని రంగాలకే పరిమితం కాకుండా అటు పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహిస్తూనే, రైతులు,

- మిగతా 2వ పేజీలో

## పోడు పట్టాల పంపిణీ నేడే

**ఆసిఫాబాద్ జిల్లాలో అర్హులైన గిరిజనులకు హక్కు పత్రాలు అందజేయనున్న సీఎం**

**రాష్ట్రవ్యాప్తంగా 1.79 లక్షల దరఖాస్తులు**



హైదరాబాద్, జూన్ 29: పోడు భూములను సాగుచేసుకుంటున్న గిరిజనులకు రాష్ట్ర ప్రభుత్వం హక్కు పట్టాలు పంపిణీ చేయనుంది. తెలంగాణ ఏర్పడిన తర్వాత తొలిసారి సీఎం కేసీఆర్ శుక్రవారం కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలో పోడు పట్టాలను పంపిణీ చేయనున్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ఎమ్మెల్యేలు అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలను అందజేయనున్నారు. ఇందులో భాగంగా 1.51 లక్షల మందికి పట్టాలను పంపిణీ చేయనున్నారు. పోడు పట్టాలు వస్తున్నందుకు సంతోషంగానే ఉన్నా.. తమపై నమోదైన కేసుల పరిస్థితి ఏంటని గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. ఉమ్మడి ఏపీలో, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా భారీగా కేసులు నమోదయ్యాయని గిరిజనులు, గిరిజన సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఏళ్ల తరబడి సాగుచేసుకుంటున్న భూములకు హక్కులు కల్పించకపోగా, సాగు చేసుకుంటున్నారన్న కారణంగా కేసులు నమోదు చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3వేలకు పైగా కేసులునమోదు చేశారని సంఘాలు చెబుతున్నాయి. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నిజామాబాద్, నల్లగొండ జిల్లాల్లోనే ఎక్కువగా నమోదయ్యాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం ఎల్లన్ననగర్‌కు చెందిన గిరిజన మహిళల అరెస్టు రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. చిన్న పిల్లల తల్లులపైనా కేసులు పెట్టి, రిమాండ్ పేరిట రోజుల తరబడి జైల్లో ఉంచారు. ఇలా రాష్ట్రంలోని పోడు భూములను సాగు చేసుకుంటున్న చాలా

- మిగతా 2వ పేజీలో

# ఎంఐఎం.. ఆట మొదలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యవహరించడానికి కారణం.. ఆ పార్టీ పగ్గాలు రాహుల్ చేతికి వెళ్లడమే అనే వాదన కూడా వినిపిస్తోంది. రాహుల్ గాంధీ వచ్చిన తర్వాత.. ఒక వర్గానికి ప్రాధాన్యం అనే పద్ధతికి స్వస్తి పలికి అన్ని వర్గాలను కలిపి వెళ్లాలని యోచించడం, ఆ దిశగా పార్టీ ప్రణాళికలు రూపొందించడం ఎంఐఎంను ఆ పార్టీకి దూరం చేసిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా.. మైనారిటీ వర్గం వ్యతిరేకించే పలు బిల్లుల విషయంలో కాంగ్రెస్ పార్టీ గట్టిగా పోరాడలేదనే వాదన కూడా వినిపిస్తోంది. అంతేకాకుండా గత ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ టీడీపీతో పొత్తుతో తెలంగాణలో పోటీ చేయడంపైనా ఆ పార్టీ గుస్సాగా ఉన్నట్లు సమాచారం. అప్పటి నుంచి ఈ రెండు పార్టీల మధ్య గ్యాప్ మరింత పెరిగిందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.

### స్వప్రయోజనాలు కూడా..

ఇక తెలంగాణలో ఎంఐఎం పార్టీ అడుగులను సునిశితంగా పరిశీలిస్తే స్వప్రయోజనాలు కూడా ఉన్నాయని అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. తెలంగాణ ఏర్పడిన తర్వాత కాంగ్రెస్ పార్టీ జీవం కోల్పోయింది. కాంగ్రెస్ తెరమరుగే అనే మాటలు కూడా వ్యక్తమయ్యాయి. ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్‌తో ఉండడం కంటే అధికార పార్టీతో ఉండడమే మేలు అని ఆ పార్టీ ఆలోచించి.. టీఆర్ఎస్‌తో దోస్తి చేస్తోందని.. ఇప్పుడు ఆ దోస్తీని కాదనుకోలేని పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

మొత్తంగా చూస్తే.. ప్రతి ఒక్క ఓటు కూడా గెలుపును ప్రభావితం చేసే ఎన్నికల్లో.. ఒక వర్గం ఓట్ల చీలిక లక్ష్యంగా అడుగులు పడుతున్నాయనే వార్తల నేపథ్యంలో.. అది ఏ పార్టీపై ఎంత ప్రభావం చూపుతుందనే విషయంలో అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని.. వీటికి సమాధానం సగటు ఓటరు మనోగతంలో నిమిడి ఉందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి.

# పోడు పట్టాల పంపిణీ నేడే

(మొదటి పేజీ తరువాయి)

మంది గిరిజనులపై కేసులు నమోదయ్యాయి. ప్రభుత్వం ఇప్పుడు పోడు భూములకు హక్కు పట్టాలు ఇస్తున్నా.. కేసుల గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం. దీంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు. పోడు కేసులు పరిష్కారం కాకపోవడంతో కోర్టుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రభు త్వం పోడు భూములకు హక్కు పట్టాలు ఇచ్చేందుకు క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లుగానే గిరిజనులపై నమోదైన కేసులన్నింటినీ పూర్తిగా ఎత్తేసేలా చర్యలు తీసుకునేందుకూ కమిటీని నియమించాలని గిరిజన సంఘాలు కోరుతున్నాయి. గిరిజనులపై కేసులన్నింటినీ బేషరతుగా ఎత్తేయాలని పోడు పోరాట కమిటీ కన్వీనర్ భూక్యా వీరభద్రం, గిరిజన సంఘం నేత శ్రీరాంనాయక్‌లు 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు.

### గిరిజనేతరుల పోడు గోడు!

పోడు పట్టాల పంపిణీలో ప్రభుత్వం అంతరాలు సృష్టిస్తుందన్న ఆరోపణలు వినిపిస్తున్నా యి. హక్కు పత్రాల పంపిణీకి గిరిజనులను మాత్రమే ఎంపిక చేయడంతో ఏడున్నర దశాబ్దాలుగా భూములు సాగు చేసుకుంటున్న గిరిజనేతరులు ఆందోళన చెందుతున్నారు. హక్కు పత్రాల పంపిణీకి గిరిజనులైతే 2005 డిసెంబరు 13కు ముందు నుంచి కాస్తులో ఉండాలని, గిరిజనేతరులు మూడు తరాలు (75 ఏళ్లకు పైగా) కాస్తు లో ఉండాలని ప్రభుత్వం నిబంధనలు విధించింది. అంటే గిరిజనేతరులకు 1930 కంటే ముం దు నుంచి అటవీ ప్రాంతంలో నివసిస్తున్నట్లుగా ఆధారాలు ఉండాలి. అయితే 1951కి ముందు నిజాం పాలనలో తెలంగాణ ప్రజలకు ఎలాంటి ప్రత్యేక నివాస పత్రాలూ ఇవ్వలేదని గిరిజనేతరులు వాపోతున్నారు.

అయినప్పటికీ తమ తాత, ముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న భూమి పై ఉన్న ఆధారాలతో చాలామంది దరఖాస్తులు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా 4.70లక్షల ఎకరాల పోడు భూముల కోసం 1.79 లక్షల మంది గిరిజనేతరులు దరఖాస్తు చేసుకున్నారు. వీటిలో సీఎం కేసీఆర్ పోడు పట్టాలు పంపిణీ చేయనున్న కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోనే ఎక్కువగా ఉన్నా యి. భద్రాద్రికొత్తగూడెం, మహబూబాబాద్, ఆదిలాబాద్, కామారెడ్డి, మంచిర్యాల తదితర జిల్లాల్లో గిరిజనేతరులు అత్యధికంగా పోడు పట్టాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. అన్ని అర్హతలు ఉన్నా, తమను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. మరోవైపు గిరిజనేతరుల ఆక్రమణలో ఉన్న భూములకు, అందిన దరఖాస్తులకు పొంత న లేకపోవడం వల్లే ప్రభుత్వం వారికి పట్టాలు ఇచ్చే అంశాన్ని పక్కనపెట్టిందన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. చాలా ఏళ్ల నుంచి పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనేతరుల అధీనంలో మూడెకరాల కంటే ఎక్కువ భూమి ఉన్నట్లు అటవీ అధికారులు పేర్కొంటున్నారు. మొత్తం మీద ప్రభుత్వం గిరిజనులకు మాత్రమే పట్టాలు ఇవ్వాలని నిర్ణయించడంతో గిరిజనేతరులకు లేనట్టేనా? అన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

# తెలంగాణ ఉద్యమ గాయకుడు సాయిచంద్ హఠాన్మరణం!



(మొదటి పేజీ తరువాయి)

క్షేత్రంలో సాయిచంద్ బుధవారం అర్ధరాత్రి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబసభ్యులు నాగర్‌కర్నూల్‌లోని ఆస్పత్రికి, హైదరాబాద్ గచ్చిబౌలిలోని కేర్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స చేస్తుండగానే సాయిచంద్ తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య రజని (33), కుమారుడు చెర్రీ (9), కుమార్తె నది (4) ఉన్నారు. సాయిచంద్ స్వస్థలం నాగర్‌కర్నూల్ జిల్లా అమరచింత. పదేళ్ల క్రితం బడంగ్‌పేట్ కార్పొరేషన్ గుర్రంగూడ వచ్చి స్థిరపడ్డారు. సాయిచంద్ మృతి తెలిసి మంత్రి హరీశ్ తెల్లవారుజామున 3:30కు ఆస్పత్రికి చేరుకున్నారు. భౌతికకాయాన్ని చూసి కంటతడి పెట్టారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. సాహెబ్‌నగర్ శ్మశానవాటికలో సాయించంద్ అంత్యక్రియలు జరిగాయి. చీఫ్ విప్ బాల్క సుమన్, కౌశిక్ రెడ్డి, పీసీసీ నేత మల్లు రవి తదితరులు సాయిచంద్ పాడె మోశారు. కాగా, 2009 నుంచి తెలంగాణ ఉద్యమానికి సాయిచంద్ గొంతు కలిపారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ సభల్లో సాయిచంద్ బృందం ప్రదర్శనలిచ్చేది. 2021 డిసెంబరులో సాయిచంద్‌ను ప్రభుత్వం గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా నియమించింది. వచ్చే ఎన్నికల్లో అలంపూర్ లేదా, ఏదైనా లోక్‌సభ స్థానం నుంచి పోటీకి అవకాశం ఇవ్వాలని ఆయన బీఆర్ఎస్ పెద్దలను కోరుతూ వస్తున్నారు.

### ఉన్నత స్థాయికి వెళ్లేవారు: కేసీఆర్



సాయిచంద్ అకాల మరణం తీవ్ర ఆవేదన కలిగించిందని గవర్నర్ తమిళిసై పేర్కొన్నారు. సాయిచంద్ మృతి తీవ్రంగా కలిచి వేసిందని, ఉన్నతస్థాయికి ఎదిగే దశలో మృతిచెందడం బాధాకరమని సీఎం కేసీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గుర్రంగూడలోని సాయిచంద్ నివాసంలో భౌతికకాయాన్ని చూడగానే కన్నీరు పెట్టుకున్నారు. కుటుంబాన్ని ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఉద్యమ సహచరుడి మరణం తీరని లోటని మంత్రి కేటీఆర్ అన్నారు. భౌతిక కాయాన్ని సందర్శించి కన్నీరు పెట్టుకున్నారు. స్పీకర్ పోచారం, మంత్రులు మహమూద్ అలీ, ఎర్రబెల్లి, తలసాని, శ్రీనివాసగౌడ్, ప్రశాంతరెడ్డి, జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్, గంగుల, ఎంపీ సంతోష్, టీపీసీసీ చీఫ్ రేవంతరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గద్దర్, విమలక్క, సుద్దాల అశోక్‌తేజ, జూలూరు గౌరీశంకర్ సంతాపం వ్యక్తం చేశారు. సాయిచంద్ అంత్యక్రియలను అధికారికంగా నిర్వహించకపోవడం పట్ల బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సాయిచంద్ పార్థివ దేహం వద్ద ప్రవీణ్ నివాళులర్పించారు.

# బాబు, వైఎస్‌ల కలబోత కేసీఆర్

(మొదటి పేజీ తరువాయి)



పేదల కోసం అనేక పథకాలు చేట్టారని, ఐటీ, ఫార్మా, వ్యవసాయ రంగాల్లో దేశంలోనే రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపారని చెప్పారు. కేటీఆర్ గురువారం హైదరాబాద్ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో క్రెడాయ్ తెలంగాణ శాఖ నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ, వచ్చే ఎన్నికల్లో 95 నుంచి వంద సీట్లు గెలుచుకొని మళ్లీ అధికారంలోకి వస్తామని ధీమా వ్యక్తం చేశారు.

ఇతర రాష్ట్రాల్లో పాగా వేస్తామని, జాతీయ రాజకీయాల్లో సత్తా చాటుతామని తెలిపారు. 'జేబులో వంద రూపాయలుంటే.. కింద ఉన్న చిల్లరను ఎవరూ ఏరుకోవాలని అనుకోరు. అలాగే మంచిగా పని చేసే ప్రభుత్వం, ప్రజలకు అండగా ఉండే ప్రభుత్వాన్ని కాదని ఎవరూ ఇతరులకు అవకాశం ఇవ్వరు. ఇప్పటి వరకు తెలంగాణలో మేం చేసిన, మీరు చూసిన అభివృద్ధి కేవలం ట్రైలర్ మాత్రమే.. అసలైన సినిమా ఇక ముందున్నది. నేను ఎలక్షన్లలో లాభం కోసం ఇది చెప్పడం లేదు. సీఎం కేసీఆర్ వద్ద ఇంకా ప్రణాళికలున్నాయి.. తెలంగాణ మరింత అభివృద్ధి చెందనుంది.' అని మంత్రి కేటీఆర్ తెలిపారు. హాలీవుడ్ సినిమాను టాలీవుడ్ కాపీ కొట్టినట్లు తెలంగాణ పథకాలను మోదీ కాపీ కొడుతున్నారని వ్యాఖ్యానించారు. తెలంగాణ కంటే మెరుగైన పనితీరు కనబరిచే రాష్ట్రాన్ని చూపించాలని రాష్ట్రంలోని విపక్షాలకు కేటీఆర్ సవాల్ విసిరారు. అలా చేస్తే తాను రాజకీయాల నుంచి తప్పుకుంటానన్నారు. హైదరాబాద్ నగరం నాది అని చెప్పుకోవడానికి పిల్లలు కూడా గర్వ పడుతున్నారన్నారు. 64 ఏళ్లలో జరగని అభివృద్ధి కేసీఆర్ నాయకత్వంలో 9 ఏళ్లలోనే సాధ్యపడిందని అన్నారు.

### పన్నులు కట్టనిదెవ్వరు?: మంత్రి కేటీఆర్

చాలామంది పన్ను చెల్లింపుదార్ల సొమ్ము వృధా చేయొద్దంటూ ప్రభుత్వానికి హితవు పలుకుతుంటారని కేటీఆర్ ప్రస్తావించారు. అసలు ఈ దేశంలో పన్ను కట్టనిది ఎవరని ప్రశ్నించారు. సబ్బు, ఉప్పు, పప్పు చివరకు పిల్లలు తాగే పాలు, మనం తినే పెరుగు మీద కూడా జీఎస్టీ వసూలు చేస్తున్నారని, అందులో పేదలు చెల్లించే పన్నుల వాటా కూడా ఉందని గుర్తు చేశారు. కోవిడ్ తర్వాత దేశంలో పేదల సంఖ్య పెరిగిందని, ఇప్పుడు భూమ్మీద అత్యధిక పేదలున్న దేశం భారతేనని చెప్పారు. హైదరాబాద్‌లో ఆకాశాన్ని అంటే భవనాలతోపాటు 1400 మురికివాడలు ఉన్నాయని చెప్పారు. పేదలను పట్టించుకోవద్దా అని ప్రశ్నించారు. పేదలకు ఇచ్చే డబుల్ బెడ్ రూమ్‌లను ఉచితాలు అనడం సమంజసం కాదని, పేదలను పట్టించుకోకపోతే అంతరాలు పెరిగి, అంతర్యుద్ధానికి దారి తీస్తుందని హెచ్చరించారు. రంగారెడ్డి, పాలమూరు జిల్లాలను సస్యశ్యామలం చేసే ప్రక్రియ తుది దశకు చేరగా, ఆగస్టు సెప్టెంబర్ నెలలో కరివేద, ఎదుల ప్రాంతాలకు నీళ్లు అందుతాయని చెప్పారు. మోదీ తెలంగాణకు ఏమీ ఇవ్వకపోవడమే కాకుండా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. తెలంగాణను దేశం మొత్తం అనుసరిస్తుందని జోస్యం చెప్పారు. పీఎం కిసాన్, అమృత్ సరోవర్ పథకాలన్నీ ప్రధాని మోదీ కేసీఆర్ నుంచి కాపీ కొట్టారని ఆరోపించారు.

### మెట్రోను 250 కిలోమీటర్ల మేర విస్తరిస్తాం

ఖమ్మం, కరీంనగర్, నల్లగొండ నగరాల్లో 50 వేల ఐటీ ఉద్యోగాలను సృష్టంచడాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి కేటీఆర్ ప్రకటించారు. మూసీ సుందరీకరణ హామీని నెరవేర్చలేక పోయామని, దాన్ని వచ్చే ఐదేళ్ల కాలంలో పూర్తి చేస్తామని చెప్పారు. మెట్రోను 250 కిలోమీటర్ల దూరం విస్తరిస్తామని, బీహెచ్ఈఎల్, హయత్‌నగర్, ఈసీఐఎల్ ప్రాంతాలకు కూడా మెట్రో వచ్చేట్లు చూస్తామని ప్రకటించారు. రక్షణ శాఖ భూములు 150 ఎకరాలను ఇస్తే 18 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ ఫ్లైఓవర్లను జేబీఎస్‌శామీర్‌పేట, ప్యాట్నీకండ్లకోయ మధ్య నిర్మిస్తామని చెప్పారు. అధికారం కోసం తహతహలాడుతున్న కాంగ్రెస్, బీజేపీల్లో నేతలకు స్వాతంత్ర్యం లేదని, వారు ఢిల్లీకి సుట్‌కేసులతో పోతేనే పనులవుతాయని చెప్పారు. బిల్డర్ల సూచన మేరకు త్వరలో గడువు తీరనున్న పర్యావరణ కమిటీ నియామకాలు చేపడతామని ప్రకటించారు.

### ప్రజల్లో క్లారిటీ ఉంది: కేటీఆర్

కేసీఆర్ నాయకత్వంలో సుస్థిర ప్రభుత్వం ఉండటం వల్లే తెలంగాణలో ఇంత అభివృద్ధి జరిగిందని కేటీఆర్ అన్నారు. ఇక్కడి అభివృద్ధిపై రాష్ట్ర ప్రజలకు పూర్తి స్పష్టత ఉందని చెప్పారు. టీఎస్‌బీపాస్, టీఎస్ఐపాస్‌లతో 21 రోజుల్లో అన్ని అనుమతులు వస్తున్నాయని ప్రస్తావించారు. ఇతర రాష్ట్రాల్లో భారీ రియాల్టీ ప్రాజెక్టులకు చదరపు అడుగుకు ఇంత చొప్పున అధికార, ప్రతిపక్షాలకు ఇవ్వాల్సి వస్తోందని చెప్పారు. మహారాష్ట్ర, గుజరాత్ లాంటి రాష్ట్రాల్లో పది రోజులుంటే హైదరాబాద్ గొప్పతనం తెలుస్తుందన్నారు.

# తెలంగాణను దోచేసి.. మూట ముల్లెతో మహారాష్ట్రకు

(మొదటి పేజీ తరువాయి)

గుర్తింపు సంఘం ఎన్నికల పరంగా కొన్నేళ్లుగా జరుగుతున్న పరిణామాలు, రాష్ట్ర ప్రభుత్వ ధోరణిని విశ్లేషిస్తే ఈ ప్రశ్నలకు 'ఔను' అనే సమాధానమే వస్తోంది. సింగరేణి ఎన్నికలకు నోటిఫికేషన్ ఇచ్చేది కేంద్ర కార్మికశాఖే అయినా నిర్వహణలో రాష్ట్ర రెవెన్యూ, పోలీసు యంత్రాంగం పాత్రే కీలకం! ఫలితంగా 2021లో ఎన్నికలు నిర్వహించాల్సి ఉన్నా ఏవేవో కారణాలు చెప్పుకొంటూ వాయిదా వేస్తున్న ప్రభుత్వం, ఈ ఏడాదీ అదే కథ నడిపిస్తోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి! ఆగస్టులోపు ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని మధ్యంత ఉత్తర్వుల్లో హైకోర్టు స్పష్టం చేసినా.. ఎప్పటిలాగే ఏవో కారణాలు చెప్పి నిర్వహించలేమని అశక్తత వ్యక్తం చేసింది. దీంతో అక్టోబరులో ఎన్నికలు నిర్వహించాలని కోర్టు తాజాగా తీర్పు వెలువరించింది. మరి.. అక్టోబరులోనైనా గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగేనా? అంటే డౌటే!! అప్పటికి అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం ముంచుకొస్తుంది. అప్పటికి ఎమ్మెల్యే ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలైతే మాత్రం సింగరేణి ఎన్నికల నిర్వహణ కొత్త ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత అన్నట్టే లెక్క!

### ఎందుకు భయం?

సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలంటే అధికార బీఆర్ఎస్ ఎందుకంత భయపడుతోంది? అంటే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు.. వాటిల్లో చాలామటుకు అమలు చేయకపోవడమే! ఆ హామీలేమిటి? అంటే ఆరేళ్లు వెనక్కి.. 2017లోకి వెళ్లాలి! ఆఏడాది అక్టోబరు 5న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. బీఆర్ఎస్ అనుబంధ తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) తరఫున ప్రస్తుత ఎమ్మెల్సీ కవిత విస్తృతంగా ప్రచారం చేశారు. స్వయంగా కేసీఆర్ సింగరేణి కార్మికులను ప్రగతిభవన్‌కు పిలిచి విందు ఇచ్చారు. టీబీజీకేఎస్‌ను గెలిపిస్తే కార్మికుల జీవితాల్లో వెలుగు నింపుతానంటూ హామీల వర్షం కురిపించారు. ఆ ఎన్నికల్లో కార్మికులు, టీబీజీకేఎస్‌కే పట్టం కట్టారు. అయితే సీఎం ఇచ్చిన హామీల్లో ఇప్పటిదాకా చాలా వరకు నెరవేరలేదని కార్మికులు గుర్రుగా ఉన్నారు. ప్రధానంగా సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలిస్తామని సీఎం మాటిచ్చారని, అయితే వాటిని కారుణ్య నియామకాల ద్వారా భర్తీ చేస్తున్నారని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అలాగే కార్మికుల్లో ఇంటిపేర్ల మార్పిడి! ఆ పేర్ల పరంగా సంస్థలో ఒక పేరు, ఆధార్ కార్డులో మరో పేరు ఉండటంతో కార్మికులు వివిధ ప్రయోజనాలకు దూరమవుతున్నారనే ఉద్దేశంతో అలాంటి కార్మికులకు పేర్ల మార్పిడి పరంగా ఉన్న ఇబ్బందులు తొలగిస్తామని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఇదీ నెరవేరలేదు. ఇక 200 గజాల ఇంటి స్థలంతో పాటు రూ.10 లక్షల వడ్డీలేని రుణం ఇస్తామని హామీ ఇచ్చి.. అమలు చేయలేదని కార్మికులు కన్నెర్రజేస్తున్నారు. సింగరేణిలో ఓపెన్ కాస్టులు లేకుండా చేస్తామని, కొత్తగా 50 భూగర్భ గనులను ఏర్పాటు చేసి, లక్ష మందికి పైగా కార్మికులకు కొత్తగా ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తామని, డిస్మిస్ అయిన కార్మికులను తిరిగి విధుల్లోకి తీసుకుంటామని ఇచ్చిన హామీలనూ అటకెక్కించారని అసంతృప్తిగా ఉన్నారు. ఇక 2014 ముందు రూ.4,500 కోట్ల లాభాల్లో ఉన్న సింగరేణి సంస్థకు సుమారు రూ.10,500 కోట్లకు పైగా అప్పులు ఉన్నట్లు కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. జెన్‌కో నుంచి ప్రభుత్వం రాయితీగా ఇచ్చిన రూ.16 వేల కోట్లు, బొగ్గు, కరెంట్ అమ్మకాలతో సింగరేణికి రూ.17,400 కోట్ల మేర బకాయిలు రావాల్సి ఉందని కార్మిక సంఘాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బకాయిలను ఇప్పించకపోగా, అభివృద్ధి పనుల పేరుతో కోల్‌బెల్ట్‌లోని 12 మంది ఎమ్మెల్యేలకు తలా రూ.2కోట్ల చొప్పున ఏటా రూ.24కోట్లు ఇస్తోందని కార్మికులు ఆగ్రహంగా ఉన్నారు.

2017 అక్టోబరు 5న కోల్‌బెల్ట్‌లోని 11 ఏరియాల్లో సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగాయి. భూపాలపల్లి, మందమర్రి మినహా తొమ్మిది చోట్లా టీబీజీకేఎస్ గెలిచింది. ఆ ఎన్నికల్లో సింగరేణిలో 11 ఏరియాల నుంచి మొత్తం 52,534 ఓట్లు ఉండగా, 49,877 ఓట్లు పోలయ్యాయి. వీటిలో టీబీజీకేఎస్‌కు 23,848 ఓట్లు రాగా, కాంగ్రెస్, టీడీపీల మద్దతుతో పొత్తుతో పోటీ చేసిన సీపీఐ అనుబంధ ఏఐటీయూసీకి 19,631ఓట్లు మాత్రమే పోలయ్యాయి. 4,217ఓట్ల మెజారిటీతో సింగరేణిలో గులాబీ జెండా ఎగరటం బీఆర్ఎస్ శ్రేణుల్లో ఉత్సాహం నింపింది. మరుసటి ఏడాది.. అంటే 2018 డిసెంబరులో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సింగరేణి కార్మికులు బీఆర్ఎస్‌కు గట్టి షాకిచ్చారు. కోల్‌బెల్ట్ ఏరియాలో 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా, మంచిర్యాల, చెన్నూరు, బెల్లంపల్లి నియోజకవర్గాల్లో మాత్రమే బీఆర్ఎస్‌ను గెలిపించారు.




# ఐసెట్‌లో 86.17% ఉత్తీర్ణత

**వచ్చేనెలలో కౌన్సెలింగ్**

**ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి**

హనుమకొండ చౌరస్తా, జూన్ 29: ఎంబీఏ, ఎంసీఏ ప్రవేశాల కోసం 2023-24 విద్యాసంవత్సరానికి నిర్వహించిన ఐసెట్ పరీక్షల ఫలితాలను విడుదల చేశారు. గురువారం కాకతీయ విశ్వవిద్యాలయం కామర్స్ సెమినార్ హాల్‌లో ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, ఐసెట్ చైర్మన్, కేయూ వైస్‌చాన్స్‌లర్ ప్రొఫెసర్ తాటికొండ రమేశ్, కన్వీనర్ ప్రొఫెసర్ వరలక్ష్మి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు సమక్షంలో ఫలితాలను ప్రకటించారు.

ఈ సందర్భంగా ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి మాట్లాడుతూ.. మొత్తం 75,925 ఐసెట్ దరఖాస్తులు రాగా, 70,900 మంది అభ్యర్థులు పరీక్ష రాయగా, వీరిలో 61,092 మంది (86.17%) అర్హత సాధించినట్లు చెప్పారు. వీరిలో పురుషులు 29,618 మంది, మహిళలు 31,473 మం ది, ట్రాన్స్‌జెండర్ ఒకరు ఉన్నట్లు చెప్పారు. వచ్చేనెలలో కౌన్సెలింగ్ ఉంటుం దని తెలిపారు.

# బీజేపీకి ఇలాంటి చికిత్సే అవసరం!

(మొదటి పేజీ తరువాయి)

అందులో ఏముందంటే.. ఓ వ్యక్తి దున్నపోతును ట్రాలీలో ఎక్కించడానికి ప్రయత్నిస్తుంటాడు. అది ఎక్కకపోవడంతో ఒక్క తన్ను తంతాడు. వెంటనే అది ట్రాలీ ఎక్కుతుంది. ఈ వీడియోతోపాటు.. "ఇలాంటి చికిత్సే తెలంగాణ బీజేపీ నాయకత్వానికీ అవసరం" అంటూ జితేందర్ రెడ్డి పోస్టు చేశారు. ఈ ట్వీట్‌ను అమిత్ షా, బీఎల్ సంతోష్, సునీల్ బన్సల్ వంటి అగ్రనేతలకు ట్యాగ్ చేశారు. అయితే, ఇది తీవ్ర వివాదాస్పదం కావడంతో కాసేపటికే మరో ట్వీట్ చేశారు. బండి నాయకత్వాన్ని ప్రశ్నించేటోళ్లకు ఎలాంటి ట్రీట్‌మెంట్ అవసరమో చెప్పే ప్రయత్నాన్ని కొందరు తప్పుగా అర్థం చేసుకున్నారని వ్యాఖ్యానించారు. కాగా, బీజేపీ నేత జితేందర్‌రెడ్డి ట్వీట్‌ను టీపీసీసీ అధ్యక్షుడు రేవంతరెడ్డి రీట్వీట్ చేస్తూ ఆయనను మెచ్చుకున్నారు.

బీజేపీ అంతర్గత 'తన్నులాట'ను అద్భుతమైన పోలికతో ప్రజలకు వివరించారని అభినందించారు. బీజేపీలో చేరినవారి పరిస్థితి గురించి జితేందర్‌రెడ్డి కంటే గొప్పగా ఎవరూ చెప్పలేరని పేర్కొన్నారు. కాగా, ఈ వీడియో ద్వారా తెలంగాణలో బీజేపీ నాయకత్వం పని తీరు ఏమాత్రం బాగోలేదని జితేందర్‌రెడ్డి చెప్పకనే చెప్పారా? నాయకత్వం వైఖరిపై అసహనంతో ఉన్నారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇంత అసంతృప్తిని వెళ్లగక్కారంటే జితేందర్‌రెడ్డి ఏమైనా పార్టీ మారుతున్నారా? అన్న చర్చ సైతం సాగుతోంది. జితేందర్‌రెడ్డి పోస్టు వైరల్‌గా మారిన నేపథ్యంలో రెండు నెలల క్రితం జరిగిన ఆసక్తికర సంఘటనను రాజకీయ నేతలు గుర్తు చేస్తున్నారు. బీఆర్ఎస్ నుంచి సస్పెండైన జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిని రెండు నెలల క్రితం జితేందర్‌రెడ్డి తన ఇంటికి ఆహ్వానించారు. చర్చల్లో భాగంగా బీజేపీలోకి రావాలని వారిద్దరినీ కోరారు. దానికి వారు ప్రతిస్పందిస్తూ ఇప్పుడున్న పరిస్థితుల్లో కేసీఆర్‌ను బీజేపీ ఓడించడం అసాధ్యమని, మీరే పార్టీ మారాలని జితేందర్‌రెడ్డికి రివర్స్ కౌన్సెలింగ్ ఇచ్చారు. దీనికి ఏం చెప్పాలో తెలియక.. 'నా సంగతి వదిలేయండి. మీరైతే పార్టీలోకి రండి' అని జితేందర్‌రెడ్డి కోరినట్లు తెలిసింది. తాజాగా వారిద్దరూ కాంగ్రెసలో చేరనున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే.



# కూకట్ పల్లి నియోజకవర్గంలో బిసి ఐక్యవేదిక సమావేశం

కూకట్పల్లి: జూన్ 29(వాయిస్ టుడే) : కూకట్ పల్లి నియోజకవర్గం బిసి ఐక్యవేదిక సమావేశం కూకట్ పల్లి ప్రశాంత్ నగర్ లో తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యాలయంలో బుధవారం సాయంత్రం 6 గంటలకు తెలంగాణ బీసీ వికాస్ సమితి అధ్యక్షులు బాశెట్టి నర్సింగ్ రావు నిర్వహించిన కార్యక్రమంలో కూకట్ పల్లి నియోజకవర్గం లో ఉన్న అన్ని డివిజన్ల నాయకులు పాల్గొని సమావేశాన్ని నిర్వహించారు, ఈ సమావేశంలో తీర్మానించిన ముఖ్య ఉద్దేశాలు మొదటిది బీసీ ఐక్యవేదిక కుకట్పల్లి నియోజకవర్గం లోని తొమ్మిది డివిజన్లో హడక్ కమిటీ ఏర్పాటు చేయాలని, రెండవది తెలంగాణ రాష్ట్రంలోని బీసీల జన గణన పూర్తి స్థాయిలో ప్రభుత్వం జరపాలని, మూడోది రాష్ట్రంలోని దళిత బంధువలె బీసీలకు బీసీ బంధు ఇవ్వాలని, నాలుగవది బీసీ బంధు లక్ష రూపాయలు స్కీం నూట ముప్పై కులాలకు వర్తింపజేయాలని, ఐదవది బీసీ బంధు లక్ష రూపాయలు నూట ముప్పై కులాలకు వర్తింపజేయాలని త్వరలో స్థానిక ఎమ్మార్వో కు మెమొ రండం సమర్పించాలని, ఆరవది బీసీ బంధు లక్ష రూపాయలు నూట ముప్పై కులాలకు వర్తింపజేయాలని త్వరలో స్థానిక ఎమ్మార్వోకు మెమోరండం అందజేయాలని, ఏడవది బిసిలు రాజకీయంగా ఎదగడానికి బీసీ లో ఉన్న అన్ని కులాల కలిసి పనిచేయాలని నిర్ణయించడం జరిగింది, ఎనిమిదవది చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన ఇవ్వమని మండల్ కమిషన్ అమలు చేయాలని




కోరుతున్నాము, ఈ సందర్భంగా బాశెట్టి నర్సింగరావు మాట్లాడుతూ బీసీలకు ఆరాధ్య దైవమైన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలను నియోజకవర్గాల్లో పలుచోట్ల ఏర్పాటు చేయాలని అన్నారు, ఈ కార్యక్రమంలో హడక్ కమిటీ సలహాదారులు మధు గౌడ్, జీ బ్రహ్మేంద్రరావు, ఎస్ జగ్గారావు, కన్వీనర్ బాశెట్టి నర్సింగ్ రావు, కో కన్వీనర్ గున్నాల వినోద్ కుమార్, యంజాల పద్మయ్య, డివిజన్ కోఆర్డినేటర్స్ సిహెచ్ శ్రీనివాస్ గౌడ్, ఎంజాల శ్రీరాములు, జి కృష్ణ, మనోహర్ చారి, వాసు యాదవ్, దేవరశెష్ట మహేందర్, కే మహేందర్, వి వెంకట్రావు, తూము సంతోష్, వడ్డే విష్ణు, ఎం వినోద్ కుమార్, సంజీవ్, శివప్రసాద్, వి శివప్రసాద్, తెలంగాణ బీసీ వికాస్ సమితి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు తేళ్ల హరికృష్ణ, కమిటీ సభ్యులు దాదె వెంకట్, సి పండిత్ రావు, జోరాపురి అశోక్, టి మధు సుధా రావు, ఎం రాజు, ఏ సంజీవ, మణిపుల వినోద్ కుమార్, వి నారాయణ, జి సత్యనారాయణ, రామ్ నారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో ఘనంగా జాతీయ గణాంక దినోత్సవం



న్యూస్ పటాన్చెరు(వాయిస్ టుడే): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్లో గురువారం జాతీయ గణాంకాల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వర్చువల్ విధానంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, హెదరాబాద్ లోని భారత గణాంక సంస్థకు చెందిన డాక్టర్ జీఎస్ఆర్ మూర్తి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్కూల్ ఆఫ్ సెన్స్ ని గణిత శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కటింగ్ స్టాక్ 'సమస్య'ను ఆయన విశదీకరించారు. ఇది అనేక నిర్ణయాలు తీసుకోవడానికి ఉపకరిస్తుందన్నారు. విద్యార్థులను అత్యంత ఆకర్షణీయమైన, కీలకమైన పాఠ్యాంశం వైపు ఆకర్షించడానికి ఉద్దేశించిన 'సరైన నిర్ణయాలు తీసుకోవడానికి గణితశాస్త్ర ప్రోగ్రామింగ్' గురించి డాక్టర్ మూర్తి వివరించారు. గీతం స్కూల్ ఆఫ్ సెన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గణితశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ ఎం.రాజా, సీనియర్ అధ్యాపకుడు ప్రొఫెసర్ బి.ఎం.నాయుడు పాల్గొన్నారు. గీతం గణాంక ఆచార్యులు డాక్టర్ డి.మల్లికార్జునరెడ్డి, డాక్టర్ కె. అనిల్కుమార్, శివ, అతిథిలతో కూడిన విద్యార్థి బృందం ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఈ వేడుకలో పాల్గొన్నారు. **మహలనోబిస్ గురించి:** భారతీయ శాస్త్రవేత్త, గణాంకవేత్త ప్రశాంత చంద్ర మహలనోబిస్ స్వేచ్ఛా భారతదేశం మొదటి ప్రణాళికా సంఘంలో పనిచేశారు. ఒక పెద్ద నమూనా సర్వేను రూపొందించడంలో, మహాలనోబిస్ దూరాన్ని గుర్తించడంలో ఆయన ప్రసిద్ధి చెందారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టిక్స్ ని స్థాపించి ఆంత్రోపోమెట్రీ రంగానికి తనవంతు సహకారం అందించారు. గణాంక రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా పలు పురస్కారాలు, బహుమతులను బిఅందుకున్నారు.



## అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలి

### బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్చెరు: త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అని, అల్లా ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని పటాన్చెరు పట్టణంలోని తన నివాసంలో ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. మినీ ఇండియా గా పేరొందిన పటాన్చెరు నియోజకవర్గంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు కలిసిమెలిసి జీవించడంతోపాటు అన్ని పండుగలు కలిసి చేసుకుంటారని తెలిపారు. గంగా జమున తెహజీబ్ సంస్కృతికి తెలంగాణ నిదర్శనం అన్నారు. పట్టణంలోని సయ్యద్ హజరత్ మురాద్ అలీషా దర్గా వద్ద నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి పాల్గొని, ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి తరానికి స్ఫూర్తిదాయకం చాకలి ఐలమ్మ

**మహనీయుల అడుగుజాడల్లో నడవాలి**

**బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట**

**పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి**

**పాశమైలారంలో చాకలి ఐలమ్మ విగ్రహ ఆవిష్కరణ**



పటాన్ చెరు(వాయిస్ టుడే న్యూస్) : తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తితో ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, అదే స్ఫూర్తితో పటాన్చెరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్ చెరు మండలం పాశమైలారం గ్రామ చౌరస్తాలో సర్పంచ్ మోటే కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు, రజక సంఘం ప్రతినిధులు, ప్రజలతో కలిసి ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ.. మహనీయుల పోరాట చరిత్రను నేటి తరాలకు తెలియజేయ చెప్పాలన్న ఉద్దేశంతో విగ్రహాలను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం జరిపిన చాకలి ఐలమ్మ జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో వివక్షకు గురైన తెలంగాణ ఉద్యమకారులను నేడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వారి సేవలను స్మరించుకుంటూ, వారి గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజేయడం జరుగుతుందన్నారు. పటాన్చెరులోని సాకి చెరువు కట్టపై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు దశరథ రెడ్డి, వెంకట్ రెడ్డి, శేకర్ రెడ్డి, నవీన్ రెడ్డి, చందు ముదిరాజ్, శ్రీకాంత్ మరియు గ్రామ ప్రజా ప్రతినిధులు, రజక సంఘం ప్రతినిధులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అభివృద్ధి సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ**
**ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**

కూకట్ పల్లిబీ జూన్ 29(వాయిస్ టుడే) తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు పెద్దపీట వేశారని, ప్రతి నియోజకవర్గంలో వ్యవసాయ కమిటీలు ఏర్పాటు చేసి రైతులు తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకునే విధంగా వ్యవసాయ మార్కెట్లు ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో నూతనంగా ఏర్పాటు చేసిన కూకట్ పల్లి నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్స వానికి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మెల్సీ నవీన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో గాయకుడిగా చురుకైన పాత్ర వహించిన గాయకుడు సాయిచంద్ మరణానికి సంతాపంగా మౌనం పాటించి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడు తూ కూకట్ పల్లి నియోజకవర్గం మార్కెట్ ను మంత్రి హరీష్ రావు సహకారంతో బోయిన్ పల్లి నుండి విడిపోయి కేపిహెచ్ బి వ్యవసాయ మార్కెట్ గా ఏర్పాటు చేశామన్నారు. కేపిహెచ్బీ కాలనీలో నూతనంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక వ్యవసాయా నికి, రైతులకు పెద్దపీట వేశారని రైతులకు 24 గంటల కరెంటు, రైతు బంధు, రైతు బీమా లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి దళారుల చేతుల్లో పడకుండా నేరుగా రైతులు ప్రభుత్వానికి ప్రజలకు అమ్ముకునే విధంగా ప్రతి నియోజకవర్గంలో వ్యవసాయ మార్కెట్ కమిటీలను ముఖ్యమంత్రి కేసీఆర్ ఏర్పాటు చేశారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. హైదరాబాద్ మహానగరంలో మంత్రి కేటీఆర్ సహకారంతో వేలకోట్ల రూపాయలతో కూకట్ పల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన ఘనత మంత్రి కేటీఆర్ కే దక్కుతుంద ని, రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన బీఆర్ఎస్ పార్టీకి మరోసారి ఓటు వేయాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.



## బంగారు తెలంగాణ బీజెపితోనే సాధ్యం

**అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు**

కూకట్పల్లి, జూన్ 29(వాయిస్ టుడే) భారత ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి జాతీయ, రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గురువారం కూకట్ పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115 డివిజన్ శక్తి కేంద్రం ఇంచార్జీ రఘురాం ఆధ్వర్యంలో డివిజన్ బిజెపి అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ నాయకత్వంలో ఇంటింటికీ గడప గడపకు బిజెపి భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జి మాధవరం కాంతారావు హాజరైయ్యారు. ఇంటింటికీ బిజెపి కార్యక్రమానికి డివిజన్ ఓటర్ల నుండి విశేష స్పందన లభించిందని, నరేంద్ర మోదీ సుపరిపాలన సాధించిన విజయాలు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు కేసీఆర్ పాలనా వైఫల్యాలను వివరిస్తూ కొనసాగిన ఈ కార్యక్రమంలో స్థానిక సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు మాధవరం కాంతారావుకు వినతిపత్రాలను అందజేశారు. ప్రజల నుండి వస్తున్న వినతిపత్రాలను సానుకూలంగా స్వీకరించి తప్పక పరిష్కారం అయ్యేలా చూస్తామని, మొద్దు నిద్రలో ఉన్న కూకట్ పల్లి స్థానిక శాసనసభ్యులు పనితనానికి నిదర్శన మన్నారు. కబ్జాలు, అక్రమ కట్టడాలపై ఉన్న శ్రద్ధ నియోజకవర్గ ప్రజల కనీస అవసరాలు తీర్చడంలో కూకట్ పల్లి శాసన సభ్యులు విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ శాసనసభ్యులు ఆగడాలు రోజు రోజుకు ఎక్కువయ్యాయని, మహిళలకు బీఆర్ఎస్ పాలనలో రక్షణ కరువైందని, భూ-కబ్జాలు, అక్రమ అరెస్టులు ఎక్కువైందన్నారు. ఇంత జరుగుతున్నా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఇలాంటి శాసనసభ్యులను వెనకేసుకు రావడం సిగ్గు చేటని, యావత్ తెలంగాణ సమాజం గమనిస్తుందనీ, తెలంగాణ ప్రజలు కలలు కన్న బంగారు తెలంగాణ బిజెపితోనే సాధ్యమని, రానున్న ఎన్నికల్లో అవినీతి, నియంతృత్వ కుటుంబ పాలనకు గుడ్ బై చెప్పి డబుల్ ఇంజన్ సర్కార్ బిజెపిని భారీ మెజారిటీతో తెలంగాణ ప్రజలు ఆదరిస్తారని కాంతారావు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రఘురాం, కుమారస్వామి, శేఖర్, సూరిబాబు, సంపర్క్ అభియాన్ విస్తారక్ సింధు, బిజెపి డివిజన్ మహిళా నాయకురాలు లక్ష్మీ, సరస్వతి, పోలింగ్ బూత్ అధ్యక్షులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉప్పల్ వైఎస్సార్‌కు ఘన నివాళులు

ఉప్పల్ ,జూన్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి):-రాష్ట్ర ట్రేడింగ్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్, దివంగత కాంగ్రెస్ సీనియర్ నాయకులు యంజాల శ్రీధర్ రెడ్డి(ఉప్పల్ వైఎస్సార్) 10వ వర్ధంతి కార్యక్రమం గురువారం ఉప్పల్‌లో జరిగింది. ఉప్పల్ వైఎస్సార్ యువసేన ఆధ్వర్యంలో గాంధీ బొమ్మ వద్ద అన్నదానం, రక్తదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నేత రాగిడి లక్ష్మారెడ్డి, టీడీపీ మల్కాజ్‌గిరి పార్లమెంటు అధ్యక్షులు కందికంటి అశోక్ కుమార్ గౌడ్, టీఆర్ఎస్ నేత సాయిజెన్ శేఖర్ హాజరై శ్రీధర్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు. ఉప్పల్ ప్రజలకు శ్రీధర్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు. చిన్న వయస్సులోనే ఉప్పల్ ప్రజల్లో గొప్ప అభిమానాన్ని సంపాదించుకొని చిరస్మరణీయుడిగా నిలిచిపోయారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అన్ని పార్టీల నేతలు, పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.



## పేదోళ్లకు ఇండ్ల స్థలాలు దక్కే వరకు పోరాటాలు ఆగవు: సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాలమల్లేష్

మేడిపల్లి,జూలై 29 (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్రంలో ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు దక్కేవరకు పోరాటాలు ఆగవని, ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ పేర్కొన్నారు.గురువారం మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో బాపరాజు అధ్యక్షతన పీర్జాదిగూడలో జరిగిన మేడిపల్లి మండల సిపిఐ కౌన్సిల్ సమావేశంలో ఎన్.బాలమల్లేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆయన తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో ఒకరోజు సమగ్ర సర్వే జరిపి రాష్ట్రంలో దాదాపు 22 లక్షలకు పైగా ఉండడానికి పేదలకు ఇండ్ల స్థలాలు లేవని ప్రభుత్వ గణాంక లెక్కలు చెప్తున్న వారికి ప్రభుత్వం 10 సంవత్సరాలు అవుతున్న ఇండ్ల స్థలాలు ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అర్హులైన పేదలందరికీ ఇండ్ల స్థలాలు దక్కేవరకు ప్రజా పోరాటాలు ఉధృతం చేయాలని పేర్కొన్నారు. మేడిపల్లి సర్వేనెంబర్ 48 లో పేదలందరికీ ఇండ్ల పట్టాలు ఇవ్వాలని సిపిఐ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. జూలై 5న పేదలకు ఇండ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్స్, ప్రభుత్వాన్ని ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇందిరాపార్క్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నామని ధర్నాలో అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొనాలని



ఎన్.బాలమల్లేష్ పేర్కొన్నారు.సిపిఐ జిల్లా కార్యదర్శి డ.జి సాయిల్ గౌడ్ ప్రసంగిస్తూ ఇండ్లు లేని పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మేడిపల్లి మండల ప్రాంతంలో పార్టీని ప్రజా సంఘాలు ఏర్పాటు చేసి ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు సి.హెచ్ దశరథ్, జె.లక్ష్మి, బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కే.ప్రమీల, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దండు రమేష్, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు వి.బి బాబ్రాజ్, బి కె ఎం యు జిల్లా ఉపాధ్యక్షురాలు మహాలక్ష్మి, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సి.హెచ్ మాధవి, బి కే ఎం యు మండల అధ్యక్షులు భూతం. ఐలయ్య, మహిళా సమాఖ్య మండల నాయకురాలు మహేశ్వరి, లక్ష్మమ్మ, రాజమ్మ, యాదమ్మ, సిపిఐ జిల్లా నాయకులు జంగయ్య, మండల శాఖ కార్యదర్శిలు కనకయ్య, భూతం నరేష్,దండు మదర్,ఇస్తారి,సోమరాజు, నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 30 జూన్ 2023



## బీరాన్న బోనాల ఉత్సవానికి హాజరైన బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు

వరంగల్ (వాయిస్ టుడే): ఈ సందర్భంగా ప్రదీప్ రావు మాట్లాడుతూ వరంగల్ ప్రజలందరూ సుఖసంతోషలతో ఉండాలని, ఈ బిరన్న బోనాల ఉత్సవం ఓరుగల్లు సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్, బిజెపి సీనియర్ నాయకులు కొల్లూరు యోగానంద్ తదితరులు పాల్గొన్నారు.



## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

హుజూర్‌నగర్ జూన్ 29 (వాయిస్ టుడే):హుజూర్‌నగర్ పట్టణంలో బక్రీద్ పండుగను ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవడం జరిగిందని ముస్లింల మత పెద్ద ముఫ్తిమహమ్మద్ గౌసొద్దీన్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడారు.. ఈరోజు గురువారం బక్రీద్ పండుగను హుజూర్ నగర్ పట్టణంలో స్థానిక ఈద్గా లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించటం జరిగింది.హుజూర్ నగర్ ముస్లింల మత పెద్ద ముఫ్తి మహమ్మద్ గౌసొద్ధిన్ గారి ఆధ్వర్యంలో బక్రీద్ పండుగ నమాజ్ అనగా (ఈదుల్ ఆజహా) ప్రార్థనను ఈద్గా వద్ద నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త గారు బోధించిన సమైక్యత. సోదరభావాన్ని అందరు అనుసరించాలని శాంతి. సహనం తొ. సమస్త మానవాళి సుభిక్షంగా ఉండాలని. త్యాగం. భక్తి. విశ్వాసానికి.శాంతి విశ్వ మానవ సౌభ్రాతృత్వానికి ప్రతీకగా ఏర్పడిందే బక్రీద్ పండగ అని ఆయన ఈ సందర్భం గా ప్రార్థనలలో ముస్లిం సోదరులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు రాష్ట్ర నాయకులు ఎండి.అజీజ్ పాషా. ఎస్కే బాజీ ఉల్ల,ఎంఏ అబ్దుల్ మజీద్,ఆస్మా నసీర్ భాయ్,%౦ని%.మన్సూర్అలీ. ఎస్.కె సైదా మేస్త్రీ,ఖయూ భాయ్, ఎస్.కె రసూల్,ఇబ్రహీం, రజాక్ బాబా,మీరా,మిల్లు రహీమ్,ఎండి. నయీమ్,.ఎండీ లతీఫ్,రౌఫ్ మేస్త్రీ,ఎస్కే. జానీ పాషా. ఎస్కే.మోహిన్.సిరాజ్. యూసుఫ్, భాషా. మౌలాలి,నజీర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు కట్టించాలి

### సిపిఎం పట్టణ నాయకులు వల్లపు దాసు సాయికుమార్

సూర్యాపేట: జూన్ 29(వాయిస్ టుడే): అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు నిర్మించాలని సిపిఎం పట్టణ నాయకులు వల్లపుదాసు సాయికుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సూర్యాపేట పట్టణంలోని ఏడవ వార్డులో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట పట్టణంలో సుమారు 20వేల మందికి సొంత ఇండ్లు లేవన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి మూడువేల ఇండ్లు మంజూరు చేస్తామని చెబుతుందని ఇవి ఏ మూలకు సరిపోవని విమర్శించారు. పట్టణంలో అనేకమంది సొంత ఇల్లు లేక కిరాయి ఇళ్లలో ఉంటూ పెరిగిన కిరాయిల తో ఇబ్బందులు పడుతూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన పేదలందరికీ గృహలక్ష్మి పథకం ద్వారా ఇండ్లు ఇవ్వకపోతే రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. సూర్యాపేట పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట పట్టణంలో అనేక వార్డులలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని ప్రభుత్వం వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. సూర్యాపేట పట్టణంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉందని వీటి నిర్మూలనకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టడంలో ఘోరంగా వైఫల్యం చెందారని వెంటనే వీధి కుక్కలను నిషేధించేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం టౌన్ కమిటీ సభ్యులు మామిడి సుందరయ్య, స్థానికులు రాచూరి జానకి రాములు, నరసమ్మ ,భవాని ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఐసెట్ రాష్ట్ర స్థాయిలో 14 వ ర్యాంకు సాధించిన ఉప్పల కౌశిక



హుజూర్‌నగర్, జూన్ 29 (వాయిస్ టుడే):సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణానికి చెందిన ఉప్పల కౌశిక గురువారం విడుదలైన తెలంగాణ రాష్ట్ర ఐసెట్ పరీక్ష ఫలితాలలో రాష్ట్ర స్థాయిలో 14వ ర్యాంక్ సాధించింది.కౌశిక తండ్రి ఉప్పల గోపాలకృష్ణ మూర్తి(సీనియర్ అడ్వకేట్) హుజూర్ నగర్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఏజిపి గా విధులు నిర్వహిస్తున్నారు.కౌశిక 10వ తరగతి సిటీ సెంట్రల్ స్కూల్ (చిల్లేపల్లి),ఇంటర్మీడియెట్ ఎక్స్ లెన్సియా కాలేజీ(శామీర్ పేట), B.Tech శ్రీనిధి కాలేజీ(ఘట్ కేసర్)లో విద్యాభ్యాసం పూర్తి చేశారు.ప్రస్తుతం జాతీయ స్థాయిలో క్యాట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న కౌశిక..రాష్ట్ర స్థాయిలో ఐసెట్ 14 వ ర్యాంకు సాధించడం పట్ల పట్టణంలోని పలువురు ప్రముఖులు,హుజూర్ నగర్ బార్ అసోసియేషన్ సభ్యులు,ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేసి అభినంధించారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం

**తెలంగాణ ప్రభుత్వం పండుగల్లో భాగస్వామ్యం**

**నేటి త్యాగాలు భవిష్యత్ తరాలకు మార్గాలు**

**ముస్లింల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట.**

**ముస్లిం సోదరులకు బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు**

**ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



కోదాడ, జూన్ 29 (వాయిస్ టుడే): బక్రీద్ పర్వదినం త్యాగానికి ప్రతీకగా నిలుస్తుందని కోదాడ అభివృద్ధి ప్రధాత, శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం బక్రీద్ పర్వదినం సందర్భంగా కోదాడ పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో ఆయన ముఖ్య ముఖ్య అతిథులుగా పాల్గొని ముస్లిం సోదర సోదరీమణులకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....... ఆకలితో ఉన్న పేద వాళ్లకు కడుపు నింపాలని మనకున్న సంపదలో ఎంతో కొంత దానం చేయాలని బక్రీద్ పండుగ ఉద్దేశం అన్నారు. నేటి త్యాగాలతోనే భవిష్యత్ తరాలకు సంక్షేమం కలుగుతుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అని కులాల మతాల వారి పండుగలో భాగస్వామ్యమై పండుగల ప్రాధాన్యతను పెంచిందన్నారు. ముస్లింల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేసిందన్నారు. ముస్లింల పిల్లలు విద్యా పరంగా అభివృద్ధి చెందాలని మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి వసతితో కూడిన నాణ్యమైన కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుంది అన్నారు. ముస్లిం ఆడపిల్లల వివాహానికి షాదీ ముబారక్ పేరుతో 1,16,000 కట్న కానుకలు అందించి సీఎం కేసీఆర్ మేనమామ గా అండగా నిలిచారన్నారు. శిథిలమైపోతున్న మసీదులు షాది ఖానాలు ఈద్గాలకు లక్షల రూపాయల బడ్జెట్ మంజూరు చేసి ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. గత పాలకవర్గాలు ముస్లింలను ఓటు బ్యాంకు గానే వినియోగించుకున్నాయని తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనార్టీలు భరోసాగా బతుకుతున్నారన్నారు. మైనార్టీ కార్పొరేషన్ ద్వారా రుణాలు అందజేస్తూ యువతకు ఉపాధి అవకాశాలను కల్పిస్తుందన్నారు అందరితోపాటు పెన్షన్లు రైతుబంధు రైతు బీమా పథకాలను వర్తింప చేస్తూ ముస్లింల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందన్నారు ముస్లిం సోదరులందరూ బక్రీద్ పర్వదినాన్ని ఘనంగా జరుపుకోవాలని అన్నారు.నియోజకవర్గ ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలను ఆలింగనం చేసుకొని సోదర భావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, పట్టణ కౌన్సిలర్లు, నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు వరం

### 137 మంది లబ్ధిదారులకు...
### 60 లక్షల 67 వేల రూపాయల విలువ గల చెక్కుల పంపిణీ
### ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్

కోదాడ, జూన్ 29(వాయిస్ టుడే): ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడు అని కోదాడ అభివృద్ధి ప్రధాత,శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని కోదాడ పట్టణం, కోదాడ, చిలుకూరు, అనంతగిరి, మునగాల, నడిగూడెం, మోతే మండలాలకు చెందిన 137మంది లబ్ధిదారులకు రూ.60.67లక్షల సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం కేసీఆర్ అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎం సహాయ నిధి ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న బాధితులను కాపాడేందుకు ప్రభుత్వం సీఎం సహాయ నిధి కింద చికిత్స కోసం ఆర్థిక సాయం అందజేస్తున్నదని ఆయన తెలిపారు. ప్రమాదవశాత్తూ గాయపడిన వారు కార్పొరేట్ ఆస్పత్రుల్లో వైద్య సేవలను పొందేందుకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తోందని అన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం సీఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తోందని అన్నారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు.ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరమని కొనియాడారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలకు సీఎం కేసీఆర్ ఆపద్బాంధవుడని అన్నారు. ఆపద సమయంలో వైద్య ఖర్చుల నిమిత్తం బాధిత కుటుంబాలకు సీఎం సహాయనిధి నుంచి అందే సాయం ఆపద్భంధువులా ఆదుకుంటుందని అన్నారు. సీఎం అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమం విషయంలో పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా వేలాదిమంది నిరుపేదల ప్రాణాలు నిలబడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు, జడ్పీటీసీ లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, మండల పార్టీ అధ్యక్షులు, ఆయా మండలాల సమన్వయ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు



హుజూర్‌నగర్, జూన్ 29 (వాయిస్ టుడే):పట్టణంలోని శ్రీ షిరిడీ సాయి మందిరం లో తొలి ఏకాదశి సందర్భంగా గురువారం రోజున అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పూజలు నిర్వహించి తొలి ఏకాదశి విశిష్టత ను తెలిపినారు. బాబా మందిరం లో ప్రాతఃకాల సమయంలో హారతి. అలంకరణ.విశేష పూజ మంత్రపుష్ప నిరాజనం తదుపరి మహిళా భక్తులచే విష్ణు సహస్ర నామ పారాయణం పటించినారు. తదుపరి మధ్యాహ్న హారతి , తీర్థ ప్రసాదములు మరియు అన్నప్రసాదాము స్వీకరించినారు. హిందూ సంప్రదాయంలో అత్యంత ప్రాముఖ్యత ఉన్న తొలి ఏకాదశి పండుగలకు ఆది. తెలుగు సంవత్సరంలో అన్ని పండుగలను వెంటపెట్టుకొచ్చే తొలి ఏకాదశి. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు త్రిపురమళ్ళ అంజయ్య , సెక్రటరీ ఓరుగంటి నాగేశ్వరరావు, ట్రెజరర్ తోడుపునూరి శేఖర్, మరియు త్రిపుర మళ్ల నాగలక్ష్మి , ఓరుగంటి రాజ్యలక్ష్మి , తోడుపునూరి విజయలక్ష్మి , కళ్యాణి, వంకాయల పద్మ ,లక్ష్మి , ఆత్కూరి సీత , పూరే వసంత , వంకాయల లక్ష్మి , గుండా జాన్సి, మాశెట్టి పద్మ శ్రీలక్ష్మి , మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా పడి వ్యక్తి దుర్మరణం

మునగాల 29 జూన్ 2023 (వాయిస్ టుడే):నల్లగొండ జిల్లా తిరుపరహారం మండలం పెద్దదేవులపల్లి గ్రామానికి చెందిన అంబటి బిక్షం 30 తన అత్తగారి ఊరైన ఖమ్మం జిల్లా పాలేరు మండలం నాయక్ అనే గూడెం గ్రామానికి వెళ్లి ఎందుకు కోదాడలో ఆటో ఎక్కగా మార్గం మధ్యలో ఆటో అదుపుతప్పి బోల్తా కొట్టడం జరిగింది. ఈ ప్రమాదంలో ఆటోలో ప్రయాణిస్తున్న అంబటి బిక్షంకు గాయాలుగా మెరుగైన చికిత్స నిమిత్తం అతనిని కోదాడ ఆసుపత్రికి తీసుకువెళ్లి చికిత్స చేస్తుండగా మృతి చెందడం జరిగింది. ఆటో డ్రైవర్ షేక్ మస్తాన్ కి కూడా ఈ ప్రమాదంలో తీవ్ర గాయాల పాలవడం జరిగింది. మృతుని తండ్రి ముత్యాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి లోకేష్ తెలియజేశారు.

## పదవ తరగతి మూల్యాంకన కేంద్ర ఏర్పాటుకై MLAకి తపస్ వినతి



మెదక్ : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మెదక్ జిల్లా కార్యవర్గ సభ్యులు మెదక్ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డితో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘ నాయకులు ఉపాధ్యాయ సమస్యల పైన ఎమ్మెల్యేతో మాట్లాడడం జరిగింది. ప్రభుత్వ పాఠశాలలో పారిశుద్ధ కార్మికుల నియామకం, నైట్ వాచ్ మెన్‌ల ఏర్పాటు, పాఠశాలల్లో విద్యుత్ బిల్లులను మాఫీ చేయాలనీ ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరానికి పదవ తరగతి మూల్యాంకన కేంద్రం మెదక్ లో ఏర్పాటుకు చేయాలనీ, రెండో విడత మన ఊరు మనబడి నిధులు అన్ని పాఠశాలకు వచ్చే విధంగా ప్రయత్నం చేయాలనీ ఎమ్మెల్యేకి వివరించడం జరిగింది. అనంతరం గౌరవ ఎమ్మెల్యే మాట్లాడుతూ నైట్ వాచ్ మెన్ లు,స్కావెంజర్ల ఏర్పాటు కోసం ప్రయత్నం చేస్తానని, SSC స్పాట్ సెంటర్ కూడా ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జిడ్డి ఎల్లం,చల్లా లక్ష్మణ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవాత్ సురేష్,రాష్ట్ర కార్యదర్శి దుబాషి భాస్కర్,రామారావు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ కిట్లను పంపిణీ చేసిన 4వ కౌన్సిలర్ శ్రీనివాస్

దుబ్బాక (వాయిస్ టుడే): దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని దుంపలపల్లి లో ఉన్నటువంటి స్కూల్ విద్యార్థులకు స్కూల్స్ హాలిడే ఉన్నప్పుడు ఆటలు ఆడుకోవడానికి క్రికెట్ కిట్లను 4 వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల శ్రీనివాస్ తన సొంత డబ్బులతో క్రికెట్ కిట్లను గురువారం రోజున విద్యార్థులకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు కూడా క్రీడలలో ముందంజలో ఉండి సత్తా చాటాలని దుంపలపల్లికి మంచి పేరు ప్రతిష్టను తీసుకురావాలని నాలుగో వార్డ్ కౌన్సిలర్ శ్రీనివాస్ కోరారు.



## తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సమావేశం

హుజూర్‌నగర్ జూన్ 29 (వాయిస్ టుడే): టి .ఎస్.యు.టి.ఎఫ్ హుజూర్ నగర్ ప్రాంతీయ కార్యాలయంలో హుజూర్ నగర్, మఠంపల్లి మండలాల ప్రాంతీయ సమావేశం లో జిల్లా కార్యదర్శి ఆర్. దామోదర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో టీ.ఎస్. యు.టి.ఎఫ్. రాష్ట్ర ఉపాధ్యక్షులు సిహెచ్. రాములు గారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారానికి టి.ఎస్.యు.టి.ఎఫ్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ఎంతోకాలంగా అపరిస్కృతంగా ఉన్న బదిలీలు, ప్రమోషన్లు ప్రభుత్వం చొరవ చూపి తక్షణమే జరపాలని, పెండింగ్ లో ఉన్న రెండు డి.ఏ లను వెంటనే విడుదల చేసి పిఆర్సి కమిటీ ఐ.ఆర్ లను వెంటనే ప్రకటించాలని, పాఠశాలలో పారిశుద్ధ్య కార్మికురాలు(స్కావెంజర్) నియమించాలని, మధ్యాహ్న భోజన కార్మికుల గౌరవేతనం రు.3000/లు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ టి.ఎస్.యు.టి.ఎఫ్ వారు కుటుంబ సంక్షేమ నిధి (ఎఫ్. డబ్ల్యు.ఎప్) లో ప్రతి సభ్యుడు చేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.ఆడమ్ గారు, రెండు మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఏ. రాజశేఖర్ రెడ్డి, వి. రామకృష్ణ, కె. చంద్రశేఖర్, సీనియర్ నాయకులు చెన్నా సైదులు గారు, బొల్లం వెంకటేశ్వర్లు, రేపాకుల రామకృష్ణ, చిక్కుళ్ళ గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా జరిగిన ధార్మిక సామూహిక ప్రార్థనలు

## జవహర్ నగరులోని ప్రజలందరికీ బక్రీద్ ఈధ్ ముబారక్ తెలియజేసిన ముస్లిం కమిటీ



మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) జూన్ 29 : త్యాగానికి ప్రత్యేక్యగా నిలిచిన ఈధ్ అలా ఆదాగా పిలవబడే బక్రీద్ పండుగను మేడ్చల్, కాప్రా, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల అన్ని ఈధ్గాలలో ధార్మిక సామూహిక ప్రార్థనలు జరిగాయి. జూన్-29, 2023, గురువారం రోజు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదరులు ప్రార్థనలకు వచ్చారు. భక్తి, శ్రద్దలను కనబరుస్తూ అల్లా హుత అల్లా పట్ల తమ విశ్వాసాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ఈధ్గా కమిటీల అధ్యక్షులు ఎం.డి.పాషామియా, కార్యదర్శి టీ.కాలేషా, కమిటీ సభ్యులు ఎం.డి.యూసూఫ్ ఖాద్రీ, గౌస్ బాబ, వహీద్, మోహిద్, ఖాన్ సాహేబ్ అలియాస్ మహ్మద్ హకీం, ఎండి. మౌలనా ఖాద్రీ, షేక్ షఫీ, మహ్మద్ హాజీ సాబ్, సైయద్ తధితరులు జవహర్ నగరులోని అన్ని మతాల ప్రజల విశ్వాసులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. కో-ఆప్షన్ సభ్యులు మహ్మద్ నూరుద్దీన్ ఫారుక్, ఇమామ్ షైబాజ్ ఆలం, షేక్ హైమద్, ఇమామ్ ఎండి సాబేర్, మౌలానా, ఫయాజ్ ఖాన్, అఖ్మర్, అబ్బు, ఇమామ్ అహ్మద్ రజ్జా, హఫీజ్ ఖలీం, ఇమామ్ ముఫ్తి సరవర సాబ్, షేక్ హసేన్, ఇమామ్ మసీ ఉజ్జామా, ఎండి.జావేద్, ఇమామ్ ముర్తుజా,ఎండి ఖరం ఖాన్, పరాన్, ఇమామ్ మహ్మద్ సాబేర్ తధితరులు బాలాజీనగరులోని వెంకటేశ్వర, వికలాంగుల కాలనీలలోగల పురాణ, నయా ఈధ్గాలలో మరియు అంబేద్కర్ నగర్, ఫరా నగర్, మల్కారం, అరుంధతీ నగర్, వైఎస్సార్ ఢంపింగ్ యార్డు ఈధ్గాలలో సజావుగా ప్రార్థనలను జరిపించారు. ప్రార్థనలు అనంతరం సోదర బావాన్ని వ్యక్తం చేస్తూ ఒకరినొకరు తన్మయంతో ఆలింగనం చేసుకొని ఈధ్ ముబారక్ తెలియజేసుకున్నారు. శాంతియుతంగా ప్రార్థనలు జరగడానికి సహకరించిన స్థానిక సీ.ఐ.సీతారాం మరియు పోలీసు సిబ్బందికి తమ ధన్యవాదాలు తెలియజేశారు.

## దుబ్బాక నియోజకవర్గ ప్రజలందరికీ ఎమ్మెల్యే రఘునందన్ రావు విజ్ఞప్తి



దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 29, వర్ధంతి సంవత్సరాల వయస్సు నిండి ఉన్న ప్రతి ఒక్క దుబ్బాక నియోజకవర్గ యువకుడికి డ్రైవింగ్ లైసెన్స్ లేనటువంటి వారందరికీ ఇదొక సువర్ణ అవకాశం మీ ఆధార్ కార్డ్ రెండు ఫోటోలు బర్త్ సర్టిఫికెట్స్ లేదా టెన్త్ క్లాస్ మెమో వీటితో ఒక దరఖాస్తు రాసి తేదీ 29 జూన్ 2023 నుండి 5 జులై 2023 సాయంత్రం 5 గంటల లోపు దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీ దరఖాస్తును సమర్పించగలరు. లైసెన్స్ ఫీజు మొత్తం నా కార్యాలయం నుంచి చెల్లించి మీకందరికీ ఉచితంగా సిద్దిపేట ఆర్డిఓ కార్యాలయం నుండి లైసెన్లు ఇప్పించబడును. ఈ అవకాశాన్ని దుబ్బాక నియోజకవర్గం లోని యువతి యువకులందరూ సద్వినియోగపరుచుకోవాలని సవినయంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

## కురుమ సంఘం సమావేశాన్ని నిర్వహించిన మండల అధ్యక్షుడు మద్దూరి పాండు

చేవెళ్ల జూన్ 29 వాయిస్ టుడే షాబాద్ మండలంలోని మండల స్థాయి కురుమ సంగం మండల అధ్యక్షుడు మద్దూరి పాండు సంఘం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో జూలై 3వ, తేది న దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా చేవెళ్ళలో దొడ్డి కొమరయ్య విగ్రహా ఆవిష్కరణను విజయవంతం చేయవలసిందిగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు మద్దూరి పాండు మరియు పాలకవర్గం మరియు షాబాద్ మండల స్థాయి గ్రామాల అధ్యక్షులు కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.



## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 28, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండల పరిధిలోని హబ్సిపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలను బుధవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అలాగే పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న సంపు పనులను పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న సంపుపై పైకప్పును పెట్టించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అలాగే పాఠశాల ఆవరణలో అసంపూర్తిగా ఉన్న సంపు పనులను పరిశీలించారు. నిరుపయోగంగా ఉన్న సంపుపై పైకప్పు వేయడంలో నిర్లక్ష్యం చేయడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వయంగా తానే దగ్గరుండి తన సహాయ సిబ్బంది మరియు స్థానిక నాయకులతో కలసి ప్రమాదకరంగా నిరుపయోగంగా ఉన్న సంపుపై పైకప్పును పెట్టించారు. పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, స్కూల్ ప్రారంభమైన చిన్నపిల్లలకు ఇబ్బందికరంగా ఉన్న సంపు మరియు ఇతర నిర్మాణ పనులలో నిర్లక్ష్యం చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో ఉపాధ్యాయులు పనితీరు స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల రిజిస్టర్లను పరిశీలించారు.

## గురుద్వారాను దర్శించుకున్న మంత్రి గంగుల, నగర మేయర్ సునీల్ రావు



కరీంనగర్, జూన్ 29( వాయిస్ టుడే): తెలంగాణ ప్రభుత్వం అన్ని మతాల వారిని సమానంగా చూస్తుందని మంత్రి గంగుల కమలాకర్ వెల్లడించారు.కరీంనగర్ పట్టణంలోని గురుద్వారా కమ్యూనిటీ భవనంలో 25 లక్షలతో నిర్మించే లంగర్ హౌస్ (వంట గది )నిర్మాణానికి నగరం యాదగిరి సునీల్ రావు తో కలిసి మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు.. పనులు త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు.. మొదట గురుద్వారాలో మంత్రి గంగుల ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సిక్ ప్రబంద్ కమిటీ సభ్యులు మంత్రి గంగులను సన్మానించి ఖడ్గాన్ని అందజేశారు. కార్యక్రమంలో నగర మేయర్ యాదగిరి సునీల్ రావు బారాసా నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ గ్రంధాలయ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్. మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు. కోఆప్షన్ సభ్యులు పుట్ట నరేందర్. పలువురు నాయకులు పాల్గొన్నారు



## తెలంగాణలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### -చెరుకు శ్రీనివాస్ రెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 29, దుబ్బాక నియోజకవర్గం దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని ధర్మాజీపేట వార్డులో దుబ్బాక ఆత్మగౌరవ యాత్ర 88వ రోజుల్లో భాగంగా బుధవారం ధర్మల్ పేటలో ఇంటింట ప్రచారంలో చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొని ప్రజల కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ తెలంగాణలో రాబోయే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అందరూ కాంగ్రెస్ పార్టీని ఆదరించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావాలని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇంటింటికి ఐదు లక్షల సహాయం రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇంట్లో ఇద్దరు వృద్ధురాలు ఉంటే కనీస పెన్షన్ 5000 రూపాయలు. ఆడబిడ్డలకు రూ.500 లకే గ్యాస్ సిలిండర్. మొదటి ఏడాది రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, శ్రీకాంత్, ఏసు రెడ్డి, ఆకుల భరత్, కాంగ్రెస్ పార్టీ దుబ్బాక కోఆర్డినేషన్ ఇంచార్జ్ మంద శ్రీనివాస్, మట్ట కిషన్ రెడ్డి ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం సమావేశాన్ని నిర్వహించిన మండల అధ్యక్షుడు మద్దూరి పాండు



చేవెళ్ల జూన్ 29 (వాయిస్ టుడే) షాబాద్ మండలంలోని మండల స్థాయి కురుమ సంగం మండల అధ్యక్షుడు మద్దూరి పాండు సంఘం సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ యొక్క సమావేశంలో జూలై 3వ, తేది న దొడ్డి కొమరయ్య వర్ధంతి సందర్భంగా చేవెళ్ళలో దొడ్డి కొమరయ్య విగ్రహా ఆవిష్కరణను విజయవంతం చేయవలసిందిగా నిర్ణయం తీసుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో షాబాద్ మండల కురుమ సంఘం అధ్యక్షుడు మద్దూరి పాండు మరియు పాలకవర్గం మరియు షాబాద్ మండల స్థాయి గ్రామాల అధ్యక్షులు కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## దళితబంధు మింగిన దొంగల ముఠా మీది.. మీరా కాంగ్రెస్ పార్టీని, మా నేతలను విమర్శించేది...?

### బీఆర్ఎస్ నాయకులను ఉతికి ఆరేసిన కాంగ్రెస్ నాయకులు

ఉప్పల్, జూన్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఆనాడు ఇందిరమ్మ దళితులకు ఇళ్లను కట్టించింది కాంగ్రెస్ ప్రభుత్వం, దళితుల సంక్షేమానికి పాల్పడింది. కానీ కేసీఆర్ ప్రభుత్వం దళితుల కోసం దళితబంధు ఇస్తుంటే,అధికార పార్టీ బీఆర్ఎస్ నాయకులు దొంగల ముఠాగా ఏర్పడి దళితులకు చేరకుండా మింగేస్తున్నారని ఉప్పల్ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. పైసకు పనికి రాని దొంగల ముఠాకు ఎంపీ రేవంత్‌రెడ్డిని, ఏ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్‌రెడ్డిని విమర్శించే అర్హత లేదన్నారు. ఈ సందర్భంగా ఉప్పల్ ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ , చిల్కానగర్ డివిజన్ అధ్యక్షులు కొంపల్లి బాలరాజు,ఏ - బ్లాక్ ఎస్ .సి .సెల్ అధ్యక్షులు లింగంపల్లి రామకృష్ణ,యూత్ జిల్లా అధ్యక్షులు కంది శ్రవణ్‌రెడ్డి, తదితరులు మాట్లాడారు.



## సుపరిపాలనకు నిలువుటద్దంలా 9 ఏళ్ల బిజెపి మోడీ ప్రభుత్వం: రేడ్డిడ్డి శ్రీనివాస్

కరీంనగర్, జూన్ 29( వాయిస్ టుడే): దేశంలో సుపరిపాలనకు నిలువుటద్దంలా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వ తొమ్మిదేళ్ల పాలన కొనసాగిందని బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రేడ్డిడ్డి శ్రీనివాస్ (బాలు) అన్నారు. మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే మైదాన ప్రాంగణంలో 9 ఏళ్ల బిజెపి ప్రభుత్వ పనితీరును వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ఆయన పంపిణీ చేశారు. ముఖ్యంగా ఇక్కడి ప్రాంతంలో వాకర్స్ ను కలిసి మోడీ గారి తొమ్మిది సంవత్సరాల పరిపాలన గురించి సమగ్రంగా వివరించి , కరపత్రాలను అందించారు. అనంతరం అక్కడి వారితో బిజెపి ప్రభుత్వానికి మద్దతు తెలియజేసేలా 9090902024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించారు. బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రెడ్డిడ్డి శ్రీనివాస్ (బాలు) ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పశ్చిమ జోన్ ఓబీసీ మోర్చా కార్యదర్శి పబ్బల ఆంజనేయులు, పశ్చిమ జోన్ కార్యవర్గ సభ్యుడు కర్రే శ్రీనివాస్ పాల్గొన్నారు.ం



## నేడు ఆత్మకూరు బండి సంజయ్ రాక

మక్తల్ జూన్ 29 (వాయిస్ టుడే): మక్తల్ నియోజకవర్గం వనపర్తి జిల్లాకు మహజన్ సంపర్క్ అభిమానులు భాగంగా గురువారం సాయంత్రం ఆత్మకూరులో నిర్వచించునున్న బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరు కారున్నారని రాష్ట్ర వర్గ సభ్యుడు జలంధర్ రెడ్డి తెలిపారు సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు నియోజకవర్గ పరిధిలోని గ్రామాల నుంచి జన సమీకరణకు వాహనాలను సమకూరుస్తున్నారు ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని దాసర్ దొడ్డి బిజెపి కార్యకర్తలు బయలుదేరారు.

## ఆత్మకూర్ బహిరంగ సభకు బయలుదేరిన కర్ని గ్రామ బిజెపి నాయకులు



మక్తల్ జూన్ 29 (వాయిస్ టుడే): మక్తల్ నియోజకవర్గం వనపర్తి జిల్లాకు మహజన్ సంపర్క్ అభిమానులు భాగంగా గురువారం సాయంత్రం ఆత్మకూరులో నిర్వచించునున్న బహిరంగ సభకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ హాజరు కారున్నారని రాష్ట్ర వర్గ సభ్యుడు జలంధర్ రెడ్డి తెలిపారు సభ నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు మక్తల్ మండలం కర్ని గ్రామం బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## ఉద్యమ, గాయకుడు సాయిచంద్ మరణం తీరని లోటు

### కళాశ్రీ అదినేత గుండేటి రాజు



జగిత్యాల, జూన్ 29(వాయిస్ టుడే) : తెలంగాణ ఉద్యమ కెరటం, ప్రజా గాయకుడు సాయిచందు మరణం తెలంగాణ కళా రంగానికి తీరని లోటని జగిత్యాల కళాకారులు అన్నారు. కళాశ్రీ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో కళాకారులు సాయి చందు మృతిపట్ల సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా కళాశ్రీ అధినేత గుండేటి రాజు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను ఉత్తేజ పరచిన గొప్ప గాయకడని, నేడు తెలంగాణ ప్రభుత్వంలో గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్ గా కొనసాగుతున్న తరణములో ఇలా జరగడం బాధాకరమన్నారు. యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని బాధలో ముంచ్చెత్తిన సాయిచంద్ మన మధ్యలో భౌతికముగా లేకున్న పాట రూపం నిలిచి లో చిరంజీవిగా ఉంటాడన్నారు. ఈరోజు కళాశ్రీ ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంతాప సభలో రెండు నిమిషాలు మౌనం వహించి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గాన కోకిల ఎలిగేటి రాజేంద్రప్రసాద్, జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎన్నం కిషన్ రెడ్డి, ఎలుగందుల రవి, బండారి వెంకటేశ్వర్లు, గొల్లపెల్లి శ్రీరాములు గౌడ్, కొమురవెల్లి లక్ష్మీ నారాయణ, గాయకుడు అభి, బద్రి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ, గాయకుడు సాయిచంద్ మరణం తీరని లోటు

### సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం సిఐటియు మండల అధ్యక్షుడు కృష్ణ



పుల్కల్: తెలంగాణ ఉద్యమ కెరటం, ప్రజా గాయకుడు సాయిచందు మరణం తెలంగాణ కళా రంగానికి తీరని లోటని ఒక దళిత జాతి నుంచి ఒక ప్రజా గాయకునిగా తెలంగాణ ఉద్యమ కారునిగా మంచి గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తి మరణ వార్త వినగానే గుండె కదిలిపోయింది కళాకారులు సాయి చందు మృతిపట్ల సంతాపం తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ప్రజలను ఉత్తేజ పరచిన గొప్ప గాయకడని, నేడు తెలంగాణ ప్రభుత్వం లో గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్మన్‌గా కొనసాగుతున్న తరణములో ఇలా జరగడం బాధాకరమన్నారు. యావత్తు తెలంగాణ ప్రజానీకాన్ని బాధలో ముంచ్చెత్తిన సాయిచంద్ మన మధ్యలో భౌతికముగా లేకున్న పాట రూపం నిలిచిలో చిరంజీవిగా ఉంటాడన్నారూ రెండు నిమిషాలు మౌనం పాటించి వహించి ఘన నివాళులు అర్పించడం జరిగింది.

# బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్,మట్టెవాడ,చింతల్,ఎల్బీ నగర్ ఈద్గాలను సందర్శించి ప్రత్యే క ప్రార్థనలు నిర్వహించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్.. బక్రీద్ పర్వదినం సందర్భంగా ఖిలా వరంగల్, మట్టెవాడ,చింతల్,ఎల్బీ నగర్ ఈద్గా లలో ప్రత్యేక ప్రార్థనలు చేసి ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్... ఈ సందర్బంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ... తెలంగాణా రాష్ట్రంలో మైనార్టీలు ఎక్కువగా ఉండే నియోజకవర్గం తూర్పు నియోజకవర్గమని,ఈ నియోజకవర్గంలో అందరం కలిసి మెలిసి ఉంటారని మైనారిటీలకు అన్ని సహాయసహాకారాలు అందిస్తూ వెన్నంటి ఉంటామని ఎమ్మెల్యే అన్నారు. ఈద్గాలు,మసీదులను అభివృద్ధి చేస్తున్నామని,మైనారిటీల సమస్యలను తీర్చడంలో ముందుంటామన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ మైనార్టీల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు రూపొందించి వారి అభివృద్దికి కృషిచేస్తున్నానన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలో మైనారిటీలకు పెద్ద పీట వేయడం జరిగిందని ఈద్గాలు,మసీదులు,జెండాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని నియోజకవర్గంలో షాదీఖాన పనులు ముమ్మరంగా సాగుతున్నాయని ఎమ్మెల్యే అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు ఉన్నారు.





## బీరన్న బోనమెత్తిన ఎమ్మెల్యే

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ కరీమాబాద్‌లో అంగరంగవైభవంగా జరిగిన బీరన్న బోనాల వేడుకకు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.. ఈ సందర్బంగా బోనం ఎత్తి ,యాటపోతును ఎత్తి,డోలు వాయించి సందడి చేసారు...బీరన్న ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించారు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు,మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులు, నియోజకవర్గ యూత్ నాయకులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి, బక్రీద్ పర్వదినం సందర్భంగా ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల..జూన్ 29(వాయిస్ టుడే): శంకర పల్లి మండలం కేంద్రంలో ఈ రోజు తోలి ఏకాదశి మరియు బక్రిద్ సంధర్భంగా , శంకర్పల్లి అయ్యప్పస్వామి దేవాలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించిన మన స్థానిక ఎమ్మేలే కాలే యాదయ్య , అలాగే ముస్లిం పేద్దలను కలిసి వారికి బక్రిద్ శుభాకాంక్షలు తేలపడం జరిగింది, ఈ సంధర్భంగా ఎమ్మేలే యాదయ్య మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు సర్వమతాలను సమానత్వం తో గౌరవించడమే పనిగా బావిస్తుందని, దానికి ఉదాహరణ గా, ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని కులలాల దేవాలయాలను కుడా అభివృద్ది పరచాడం, అలాగే మసీదు,ఈద్గాలను ,చర్చులను కుడా అభివృద్ది పరచడం సమానత్వంలో బాగమే అని తేలిపారు, శంకర్పల్లి పురపాలక సంఘం పట్టణ ముస్లిం మత పెద్దలు మహమ్మద్ జాకీర్ ను బక్రీద్ పండుగ పురస్కరించుకున్న ఆయన ను మర్యాదపూర్వకంగా కలసి, ఆలింగణం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జాకీర్ నివాసంలో భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో శంకర్పల్లి మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ , వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, కౌన్సిలర్ పాండురంగారెడ్డి మరియు టిఆర్ఎస్ పట్టణ ప్రెసిడెంట్ వాసుదేవ్ కన్నా పాల్గొన్నారు

# సాయి చంద్ మరణం పార్టీకి తీరనిలోటు

## -భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి

భువనగిరి,జూన్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి) :-ప్రముఖ గాయకుడు, ఉద్యమ కారుడు తన పాటలతో తెలంగాణ ఉద్యమానికి ఆధ్యం పోసిన వ్యక్తి రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చంద్ మరణ వార్త తనని దిగ్భ్రాంతి కి గురిచేసిందన్నారు. ఉద్యమంలో తనది విస్మరించలేని పాత్ర అని తన ఆత్మకు శాంతి చేకూరాలని తెలంగాణ గడ్డ ఒక మంచి గాయకుణ్ణి కోల్పోయిందని వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నానని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అన్నారు.



## నూతనంగా గ్రామ పంచాయితీ భవనముల నిర్మాణాలను మూడు నెలలలోపు పూర్తి చేయాలి

### జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ



భువనగిరి,జూన్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి యాదాద్రి జిల్లాలో నూతనంగా మంజూరైన 113 గ్రామ పంచాయితీ భవనముల నిర్మాణాలను మూడు నెల లోపు పూర్తి చేయాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు దీపక్ తివారీ పంచాయతీ రాజ్ ఇంజనీర్లను ఆదేశించారు.కాన్ఫరెన్స్ హాల్లో ఆయన అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 421 గ్రామ పంచాయతీలకు గాను భవనాలు లేని 113 గ్రామపంచాయతీలకు కొత్తగా భవనాలు మంజూరయ్యాయని, వీటి పనులను వెంటనే చేపట్టి మూడు నెలల్లోపు పూర్తి చేయాలని పంచాయతీరాజ్ ఇంజనీర్లను ఆదేశించారు. ఉపాధి హామీ పనుల క్రింద 84, ఎస్.డి.ఎఫ్. కింద 24, ఆర్.జి.ఎస్.ఏ.వై. కింద 5 గ్రామ పంచాయతీ భవనాలు పూర్తి చేయాల్సి ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు,జిల్లా పంచాయితీ అధికారి సునంద, పంచాయతీరాజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.



## ప్రభుత్వ విప్ సునీత మహేందర్ రెడ్డి దిగ్భ్రాంతి

భువనగిరి,జూన్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి):- రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్, ప్రముఖ గాయకుడు సాయిచంద్ అకాల మరణం పట్ల రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆలేరు మండలము కొలనుపాక గ్రామములో సాయి చంద్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తెలంగాణా ఉద్యమంలో ,తెలంగాణా పునర్ నిర్మాణంలో సాయిచంద్ సేవలు చిరస్మరణీయంగా నిలిచి పోతాయన్నారు. సాయిచంద్ ఆత్మకు శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంగా ఉండాలని ఆమె చెప్పారు.

## ఘనంగా దుబ్బాకలో బక్రీద్ వేడుకలు

దుబ్బాక (వాయిస్ టుడే) న్యూస్ జూన్ 29, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం ఈద్-అల్ - అదా (బక్రీద్ ) వేడుకలు గురువారం ఘనంగా జరుగుతున్నాయి ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో వేడుకలను నిర్వహిస్తున్నారు. పండగ సందర్భంగా దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్ లో మరియు దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలో ప్రధాన ఈద్గాల్, మసీదులు ముస్తాబయ్యాయి. అల్లా పై ఉన్న విశ్వాసాన్ని చాటుతున్న త్యాగాలకు మారుపేరుగా ఈ పర్వదినాన్ని ముస్లిం సోదరులు జరుపుకుంటున్నారు ఒక్కొక్కరు ఆలింగానం చేసుకొని శు భాకాంక్షలు తెలుపుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మజీద్ కమిటీ సభ్యులు మహమ్మద్ ,జాంగిర్, వైస్ కమిటీ సభ్యులు సలీం పాల్గొన్నారు.



## నా మీద వస్తున్న ఆరోపణలు అన్నీ బూటకమే త్వరలోనే వాస్తవాలు అన్ని బయటికి వస్తాయి

### కార్పొరేటర్ బైటింటి శారదా పరమేశ్వర్ రెడ్డి

పిర్జాదిగూడ, జూన్ 29 (వాయిస్ టుడే): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడవ డివిజన్ కార్పొరేటర్ భర్త ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, నా మీద వస్తున్న ఆరోపణలను తీవ్రంగా కండిస్తున్నాను, కార్పొరేటర్ భర్తను అయినదుకే నా మీద ఈ ఆరోపణలు, గత కొన్ని రోజుల నుండి నా మీద వస్తున్న ఈ ఆరోపణలు పూర్తిగా నిరాధారం,సత్యనారాయణపురం కాలనీలో సర్వే నెంబర్ మూడు వందల ఇరవై గజాల స్థలం 1989 లో రిజిస్టేషన్ చేయడం జరిగింది, అ డాక్యుమెంట్ శ్రీనివాస్ అనే వ్యక్తి 2014 లో కొనడం జరిగింది,అనంతరం బి2016లో నేను కొనడం జరిగింది,1992 సంవత్సరంలో గ్రామ పంచాయితీ అనుమతితో రూమ్ నిర్మించి,కరెంట్ మీటర్ తీసుకోవడం జరిగింది,కాని 2003 సంవత్సరంలో సోసైటీ అధ్యక్షులుగా ఉన్న మల్లారెడ్డి అనే వ్యక్తి డబుల్ రిజిస్టేషన్ చేసి అమ్మారు,అదే కాలనీలో దాదాపు 200 మంది బాధితులు ఉన్నారు,కాలనీ అధ్యక్షులుగా 20 సంవత్సరాలుగా ఉంటు అనేక మందిని మోసం చేయడం తో అతని మీద అనేక కేసులున్నాయి,నాపై వ్యక్తిగత ఆరోపణలు చేస్తూ కార్పొరేటర్ భర్త అంటూ ఆఫాదించడం,బెదిరిపులకు దిగుతూ న్యాయంగా కొన్న స్థలంను బ్లాక్ మెయిల్ చేస్తూ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు,ఇకపై బాధితుల తరుపున ప్రత్యక్షంగా న్యాయ పోరాటానికి సిద్ధం అయితున్నా,విలేకర్లు సమావేశంలో డివిజన్ పార్టీ అధ్యక్షులు వనాంపల్లి గోపాల్ రెడ్డి, సత్యనారాయణపురమ్ ప్రధానా కార్యదర్శి దిరాజ్ రెడ్డి కాలనీ వాసులు ముత్యం రెడ్డి,మనోహర్ రెడ్డి,రంగారెడ్డి కిరణ్ కుమార్త తదితరులు పాల్గొన్నారు.



## "బోనం ఎత్తిన మాజీ మంత్రి కొండా సురేఖ"

వరంగల్ (వాయిస్టుడే): వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కరీమాబాద్%ఓ% శంబునిపేట రంగ సాయి పేట లో గొల్లకురుమ కులస్థుల ఆరాధ్య దైవమైన బీరన్న బోనాల పండుగా సందర్భంగా ప్రత్యేక బోనంతో ఊరేగింపుగా వెళ్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి "కొండా సురేఖ" అనంతరం వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ... గొల్ల కురుమ కులస్తులకు బీరన్న బోనం ఎంతో విసిష్టమైనదని అన్నారు,తాము కోరిన కోర్కెలు నెరవేర్చాలని పిల్ల పాపాలను సల్లగా చూడాలని, వరంగల్ తూర్పు నియోజకవర్గ ప్రజలు సుఖశాంతులతో ఆనందంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ రమేష్,మడిపల్లి కృష్ణ,మీసాల ప్రకాష్,నారగోని మురళిగౌడ్, వరంగల్ కాంగ్రెస్ పార్టీ సిటీ మహిళా అధ్యక్షురాలు నారగోని స్వప్న గౌడ్, సయ్యద్ వస్సిం,రేణిగుంట్ల శివ, బొల్లం శివ,శ్రీధర్,సాజిత్,సత్తార్, సంపత్,షేర్ల కిషోర్,వినోద్,దాసరి రాజేష్, లాజర్,బొట్ల సదానందం,కూర తోటసదానందం,అనిల్ తదితరులు కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,కొండా అభిమాలు పాల్గొన్నారు.



## అధికారంలోకి వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు

రామకృష్ణాపూర్ జూన్ 29 (వాయిస్ టుడే): రాష్ట్రంలో అధికారంలోకి వస్తే పేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తామని బిజెపి మంచిర్యాల జిల్లా విస్తరక్ యాదగిరి అన్నారు.మహాజన్ సంపర్క్ కార్యక్రమంలో భాగంగా గురువారం పట్టణంలోని రామాలయం ఏరియాలో కార్యకర్తలతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా దేశంలో గత తొమ్మిది సంవత్సరాలుగా నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధిని సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మహంకాళి శ్రీనివాస్. బీజేపీ నాయకులు ఎల్పుల సత్యనారాయణ. ఓరుగంటి సాయి. బంగారు ప్రసాద్. దొంతమళ్ళ శ్యాం సుంకరి లక్షన్. నర్సింగ్. కూనమళ్ళ బాబు. బోయిని శరన్ రాజ్. గోడిశెల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డిని కలిసిన పోత్నక్ ప్రమోద్ కుమార్

### కలిసికట్టుగా పనిచేస్తే కాంగ్రెస్ దే విజయం పోత్నక్ ప్రమోద్ కుమార్



భువనగిరి, జూన్ 29 (వాయిస్ టుడే ప్రతినిధి):- హైదరాబాదులో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ కలిసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా భువనగిరికి చెందిన ప్రమోద్ కుమార్,గజ్వేల్ నియోజకవర్గానికి ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన తదుపరి జరిగినటువంటి పార్టీ కార్యక్రమాలపై స్థానిక సమస్యలపై స్థానిక నాయకత్వంపై రిపోర్టును తయారుచేసి పార్టీ బలోపేతం కోసం కృషి చేసినటువంటి సందర్భ వివరాలను అందజేశారు. గజ్వేల్ నియోజకవర్గం లో ఉన్నటువంటి నాయకులు అందరి ఆలోచనలతో సమన్వయపరచి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కోసం కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని,రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం,గజ్వేల్ నియోజకవర్గం నుండి ప్రారంభం కావాలని కేసీఆర్ను ఆయన కుటుంబ సభ్యులందరినీ గద్దె దించాలని, ఆ విధంగా గజ్వేల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకత్వం అంతా కలిసికట్టుగా పని చేయాలని ఆయన వివరించారు.